






# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 15-9-2025 పేజీలు : 18





## ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథకంలో

# నడుస్తోంది...

- బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా
- విశాఖ రైల్వే గ్రౌండ్లో సారథ్యం ముగింపు సభ విజయవంతం

2వ పేజీలో




## ఋషి కొండ బీచ్‌లో ఇద్దరు యువకులు గల్లంతు..!

⇨కొనసాగుతున్న గాలింపు చర్యలు ⇨ఇద్దరూ పీఎం పాలెం ప్రాంతానికి చెందిన యువకులుగా గుర్తింపు

2వ పేజీలో

# దేవునికి శఠగోపం..!

- దేవాదాయ శాఖలో అవినీతి జలగలు..
- కాసులకు కక్కుర్తిపడుతున్న ఈవోలు
- అన్నింటా కొనసాగుతున్న కమిషన్ల పర్వం..



2వ పేజీలో

గాదిరాజు ప్యాలెస్‌లో జాతీయస్థాయి

# శునకప్రదర్శన



2వ పేజీలో

# సర్కార్ భూములకు పంచాయతీ పన్ను..!




- పద్మనాభం మండలం లో పంచాయతీ అధికారుల అవినీతి తీరు..!
- ప్రభుత్వ భూముల్లో అనధికార కట్టడాల జోరు
- తప్పుడు సర్వే నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేసి పన్నులు
- 2021 నుండి పన్ను నిలిపివేసిన పంచాయతీ అధికారులు మళ్ళీ దాసోహం
- ప్రమోషన్ మీద వెళ్తూ పన్ను వేసి వెళ్లేందుకు సన్నద్ధమైన సంబంధిత అధికారులు

7వ పేజీలో

# ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథకం లో నడుస్తోంది..



**మేజర్ న్యూస్ : ప్రత్యేక ప్రతినిధి**

**• ఫలించిన బీజేపీ అధ్యక్షుడు మాధవ్,బీజేపీ శ్రేణుల వ్యూహాలు • ఉత్తరాంధ్ర దేముళ్ల నమస్కారం తో మొదలైన సభ • కూటమి తోనే ఏపీ అభివృద్ధి •సస్యశ్యామలంగా ఆంధ్రప్రదేశ్ • గత వైకాపా పాలనతో రాష్ట్రం బ్రష్ట పట్టించారు • ఏపీని మళ్లీ అభివృద్ధి పట్టాలు ఎక్కించాం • 2029 లో మాదే విజయం**

అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిరునామాగా మారిందని బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డారు.విశాఖలో జరిగిన సారధ్యం ముగింపు బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూకనకమహాలక్ష్మి అమ్మవారికి, వరాహ నరసింహ స్వామి వారికి నమస్కరించి నా ఉపన్యాసం మొదలు పెడతానని వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎప్పుడు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని వెల్లడించారు.ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన ప్రజా రంజకంగా సాగుతుందని కొనియాడారు.ప్రధాని నరేంద్ర మోడీ అలాగే బిజెపి కూడా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ పార్టీ అసమర్థ పాలన వలన ఎన్నికలలో ఘోరంగా ఓటమి పాలు అయిందని తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ లో బిజెపి,టిడిపి,జనసేన అసెంబ్లీ ఎన్నికలలో తమ సత్తా చాటి విజయం సాధించి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఒక మంచి ప్రభుత్వం ఏర్పడటం ఒక శుభ పరిణామం అని కొనియాడారు.విశాఖపట్నం తూర్పు తీరానికి తలమానికం వంటి ఆభరణమని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు తిరుపతి పర్యటనకు వచ్చినపుడు చెప్పాను. వైకాపా ఓటమి చెందడం ఖాయమని స్పష్టంగా తెలియజేసినట్లు జరిగిందన్నారు.వైకాపాను ఓడించి తమ కూటమిని అధికారానికి తెచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీని మళ్లీ అభివృద్ధి పట్టాలు ఎక్కించామని స్పష్టం చేశారు.2014లో మోదీ ప్రధాని అయినపుడు దేశ ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్తంగా ఉంది. మనదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదకొండో స్థానంలో ఉండేది. ఇపుడు మూడో స్థానానికి చేరుతున్నామన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో దూసుకుపోతున్నామని, రక్షణ రంగ ఎగుమతుల్లో సైతం ఏడు రెట్ల ప్రగతికి చేరామని చెప్పారు. సెల్ ఫోన్ల తయారీలో 92 లక్షలు సంఖ్య దాటామని పేర్కొన్నారు.అమృత్ వంటి పథకాలతో లక్షల వ్యయంతో సమగ్రాభివృద్ధి జరుగుతోందన్నారు. కాకినాడ విశాఖ ఫిషింగ్ హార్బర్ల పునర్నిర్మాణం జరుగుతోందన్నారు. విద్యారంగంలో ఎన్నో సంస్థలు ఏపీకి వచ్చాయని చెప్పారు. తొమ్మిది వేలకిలోమీటర్ల జాతీయ రహదార్ల నిర్మాణం సాగుతోందని వెల్లడించారు. సాగరమాల కింద 15 పోర్టులు నిర్మిస్తున్నామని తెలియజేసారు.రైల్వేల్లో అమృత్ భారత్ స్టేషన్లు, పట్టాలమీద వందే భారత్ రైళ్లు పరుగులు తీస్తున్నాయన్నారు. ఆయుష్మాన్ భారత్, స్పెషాలిటీ ఆస్పత్రులు, కొత్తగా 17 వైద్య కళాశాలలు వచ్చాయని వెల్లడించారు. విమానాశ్రయాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. భోగాపురం విమానాశ్రయం 625 కోట్లతో నిర్మాణం అవుతోందని, విశాఖ రైల్వే జోన్ సిద్ధమైందని,పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు వస్తోందని, కోటీ ఇరవైలక్షల పెట్టుబడి. సెమీకండక్టర్స్ ప్రాజెక్టు వచ్చిందని వెల్లడించడం జరిగింది. ఆంధ్రప్రజల మనసులో మోదీ ఉన్నారని, మోదీ మదిలో ఆంధ్రప్రజలున్నారని తెలియజేసారు. మన రాజకీయం అభ్యుదయం కోసమేనని చెప్పారు.కోట్లాది కార్యకర్తల కృషి వల్లనే దేశాన్ని బిజెపి అభివృద్ధి చేయగలుగుతోందన్నారు.ఏపీ బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్మాట్లాడుతూజిజులై 27 న సారథ్యం పేరిట దేవుని గడప నుంచి మొదలైన యాత్ర నేడు విశాఖలో ముగించడం జరిగిందన్నారు. జాతీయ బిజెపి అధ్యక్షులు జెపి నడ్డాను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివప్రకాష్జీ తీసుకు వచ్చారన్నారు. ఆ ఇద్దరికీ కృతజ్ఞతలు. మీ ఆశీస్సులతో ఇంటింటికి బిజెపిని తీసుకుపోతామన్నారు.సారధ్యం నేటితో ముగియలేదు. ఇది ఆరంభం మాత్రమేనని చెప్పారు. తొలి విడత ముగిసింది అంతే, భాజపాను గ్రామగ్రామానికి విస్తరించడం లక్ష్యమని అన్నారు. ప్రపంచ ప్రజల అభిమానం పొందిన ప్రధాని మోదీకి ప్రజల అభిమానం ఉందన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు నడుద్దామన్నారు. విశాఖ స్టీలు ప్లాంటును నాడు వాజపేయి, నేడు మోదీ ఆదుకున్నారన్నారు. ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివప్రకాష్, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మంత్రి సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలను దాడులు



**ఆరిలోవ, సెప్టెంబర్ 14,మేజర్ న్యూస్ :**పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐలు భాస్కరరావు, అప్పలనాయుడుల నేతృత్వంలో ఎస్సై భరత్ కుమార్ రాజు తమ సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలను గుర్తించి జూదరులను పట్టుకుంటున్నారు.. తాజాగా ఆదివారం ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్ధార్థ నగర్ లో ఓ పేకాట స్థావరంపై సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ మేరకు అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురు జూదరులను అదుపులోకితీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.1,52,000 నగదు పట్టుకున్నారు.

## గాదిరాజు ప్యాలిస్‌లో జాతీయస్థాయి శునకప్రదర్శన

విశాఖపట్నం: సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ : విశాఖ నగరంలో కెన్నెల్ అషోసియేషన్ ఆధ్వర్యంలో కెన్నెల్ క్లబ్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో ఎంవీపీ కాలనీ గాదిరాజు ప్యాలిస్ లో జాతీయస్థాయి శునకప్రదర్శన నిర్వహించారు. దేశ నలుమూలల నుండి వివిధ రాష్ట్రాల శునకాలను ఈ ప్రదర్శనలో ఉంచారు . ఛా..ఛ్..జాతికి చెందిన ఈ శునకం సింహంలా కన్పిస్తోంది. భారీగా జుత్తుతో ఉండటంతో అక్కడకొచ్చిన సందర్శకుల్ని ఎంతగానో ఆకట్టుకుంది.అనేక శునకాలను ఈ ప్రదర్శన లో ఆకర్షణ గా నిలిచాయి.దీనితో గెదరాజ్ ప్యాలిస్ లో సందడి నెలకొంది.



## భద్రయ్యపేటలో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభించిన గంటా

**పద్మనాభం, సెప్టెంబర్ 14,మేజర్ న్యూస్ :** పద్మనాభం మండలంలో రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న భద్రయ్యపేట గ్రామంలో రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ఆధ్వర్యంలో నిర్మించినటువంటి ఆర్ ఒ ప్లాంట్ ను భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారు 300 మంది నివసిస్తున్న ఈ భద్రయ్యపేట గ్రామంలో 50 మందికి పైగా కిడ్నీ వ్యాధి సమస్య ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వారందరికీ కూడా ప్రభుత్వం తరఫున నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. సుమారు 50 రోజుల క్రితం భద్రయ్యపేట గ్రామంలో ఈ కిడ్నీ వ్యాధి సమస్య ఉందని తెలిసిన వెంటనే, ఈ గ్రామంలో తమ సొంత నిధులతో ఆర్ ఒ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని తెలిపిన రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ప్రెసిడెంట్ కంచర్ల రామప్రసాద్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సుమారు 100 కుటుంబాలకు నిత్యవసర సరుకులను కూడా అందించిన రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ప్రెసిడెంట్ కంచర్ల రామప్రసాద్ ను గంటా అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సెక్రటరీ సాహిద మెహిది, జిల్లా గవర్నర్ నామిని శోభన్ ప్రకాష్, అకీమ్, శేషుబాబు, కంకటాల మల్లిక, పైడా కృష్ణ, కృష్ణ కాంత్, పద్మనాభ మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవునికి శఠగోపం..

( విశాఖపట్నం/ మేజర్‌న్యూస్)

దేవాదాయ శాఖలో అవినీతి రాజ్యమేలుతుంది.. అదిక శాతం 6ఎ, 6బి కేటగిరికి చెందిన పలు ఆలయాల్లో ఈవోలు అడ్డదారులు తొక్కుతున్నారు. అన్నింటా కమిషన్ల పర్వం కొనసాగిస్తూ ఆలయ అదాయానికి గండి కొడుతున్నారు. దైవ సన్నిదిలో పనిచేస్తూ .. ఆ దైవానికే శఠగోపం పెట్టడం కొంతమంది ఈవోలకే చెల్లింది.వాస్తవానికి ఉత్తరాంధ్ర జిల్లాలో రెండువేలకు పైగా ఆలయాలు ఉండగా అందులో వంద ఆలయాలు వరకు అదాయం ఎక్కువగా వచ్చే ఆలయాలు ఉన్నాయి. వాటిలో అత్యదికంగా అదాయం వచ్చే సుమారు 30 పైగా ఆలయాలను 6ఎ కేటగిరిలో, మద్య స్థాయిలో అదాయం వచ్చే 6 బి కేటగిరి ఆలయాలు 65 ఉన్నాయి. ప్రస్తుతం 6ఎ, 6బి కేటగిరిలో ఉన్న ఆలయాల్లో ఎక్కువగా అవకతవకలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలు ప్రముఖ ఆలయాల్లో అవినీతి ఇటీవల వెలుగు చూసింది. సింహాచలం నృసింహ స్వామివారి దేవస్థనంలో పలు అవీనీతి ఘటనలు వెలుగుచూసిన విషయం విదితమే. అలాగే ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఇటీవల వెండి వివరాల్లో అవకతవకలు, రసీదుల పుస్తకం మాయం వంటి ఘటనలపై విచారణ జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల విశాఖ జిల్లా కలెక్టర్ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానాన్ని అకస్మిక తనికీ చేయడం జరిగింది.

**ప్రసాదాలు, అన్నదానం, ఉత్సవాల్లో చేతివాటం..**

పలు ఆలయాల్లో ప్రసాదాలు తయారీ, అన్నదానం , దేవస్థానంలో జరిగే ఉత్సవాల్లో కొంతమంది ఆలయ ఈవోలు తమ చేతివాటం కనబరుస్తున్నారు. అన్నదానం ఎంతమంది చేస్తున్నారో పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో బయోమెట్రిక్ పద్దతిని అవలంబించాలని సర్కులర్ జారీ చేసి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పలు ఆలయాల్లో ఈ విదానాన్ని అమలు చేయడంలేదు. అలాగే ప్రసాదాలు తయారీలో కూడా దేవాదాయ శాఖ ఉద్యోగులు చేతి వాటం చూపిస్తున్నారన్న అపవాదు ఉంది. ఇక ఉత్సవాలు వచ్చేయంటే పలువురు ఈవోలకు పండగే.. పండగ అని చెప్పాలి.ఉత్సవాల్లో ఖర్చును అదికంగా చూపించి, అందిన కాడికి దోచేస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో విశాఖలో అవినీతి నిరోదక శాఖ అదికారులకు దొరికిపోయిన ఈవోలు ఉన్నారు. మరోవైపు పలు సత్రాలు,మార్కెట్లు, దేవాదాయ శాఖ ఆస్తులు, దుఖానాలు లీజుల వ్యవహారం లో కూడా పలువురు ఈవో తీరు పలు అనుమానాలకు తావిస్తుంది.

**ప్లేట్ కలెక్షన్ ఫుల్.. హుండీ అదాయం నిల్..**

దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల్లో ప్లేట్ కలెక్షన్ నిషేదం ఉంది. కానీ ఈ నిభంధను ఆలయ కార్యనిర్వాహణాదికారులు పాటించడం లేదు. పైగా వారికి మద్దతు ఇస్తూ అర్చకుల ప్లేటు కలెక్షన్‌లో ఈవోలు వాటా తీసుకుంటున్నారు. ఫలితంగా స్వామివారి, అమ్మవారి హుండీ అదాయానికి గండిపడుతుంది. మరోవైపు విశాఖ నగరంలోని ఒక ఆలయ అర్చకుడు మరో అడుగు ముందుకు వేసి ఉదయానే తన అస్మదియుడు (ఆలయంతో సంభందంలేని పంతులుచే) ఒక తెల్లకాగితాల పుస్తకం పట్టుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాం విరాళం ఇమ్మని అడుతున్నారు. ఎటువంటి రసీదు లేకుండా అర్చకులు డబ్బులు తీసుకుంటారు. ఈ విషయం తెలిసినా సదరు ఈవో పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఏదైమైనప్పటికీ దేవాదాయ శాఖ జరుగుతున్న అవినీతిని కట్టడి చేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

## ఋషి కొండ బీచ్ లో ఇద్దరు యువకులు గల్లంతు..!



**మధురవాడ, సెప్టెంబర్ 14,మేజర్ న్యూస్ :** సరదాగా బీచ్‌లో గడుపుదాం అనుకున్న వారి ఆశలు గల్లంతయ్యాయి.వారి సరదా ప్రాణాల మీదకు తీసుకొచ్చింది.స్నానం కోసం బీచ్‌లోకి దిగిన ఇద్దరు యువకులు గల్లంతయ్యారు.ఆదివారం నలుగురు యువకులు సరదాగా బీచ్ లో గడిపేందుకు విశాఖ ఋషికొండ సాయి ప్రియ రిసార్ట్స్ దగ్గర బీచ్ లోకి దిగారు. కాసేపు బీచ్‌లోకి స్నానాలు చేశారు.సరదాగా ఈత కొట్టారు.అయితే ఇంత లో ఊహించని విధంగా పెద్దగా కెరటాలు ముందుకు వచ్చి అందులో ఇద్దరి నీ లోపలికి తీసుకువెళ్లిపోయింది. అప్పటికే నలుగురిలో మిగిలిన ఇద్దరు యువకులు సముద్రం నుంచి బయటకు వచ్చేసారు.సమాచారం అందుకున్న టూరిజంశాఖ సముద్రంలో గల్లంతైన వారి కోసం బోటుతో గాలించిన ప్రయోజనం లేకపోయింది.మునిగిపోయిన వారిలో సంజయ్ (15), శ్యామ్ సాయి(15)ఉన్నారు.ఈ నలుగురు పిఎం పాలెం ప్రాంతానికి చెందిన యువకులుగా గుర్తించారు.స్థానిక పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గల్లంతయిన ఆ ఇద్దరు కోసం ఇంకా గాలింపు చర్యలు కొనసాగు తున్నాయి.ఈ సంఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## పౌల్ట్రీ వ్యర్థాలను బయటపడేస్తే కఠిన చర్యలు

**– పశుసంవర్ధక శాఖ ఏడిఏ దినేష్ కుమార్ హెచ్చరిక**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** పౌల్ట్రీ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పశుసంవర్ధక శాఖ ఏ డి ఏ దినేష్ కుమార్ హెచ్చరించారు. పత్రికల్లో వచ్చిన వార్తలకు కె. కోటపాడు ప్రాంతీయ సహాయక సంచాలకులు, ప్రాంతీయ పశు వైద్యశాల ఏర్పాటు వారి పర్యవేక్షణ దేవరాపల్లి పశు వైద్యాధికారులు, పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో తో పాటు గ్రామ సర్పంచ్ ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం చేనులపాలెం లో పారవేసిన కోళ్ల కళేబరాలను బయో సెక్యూరిటీ చర్యలు పాటించి గోత్రం తీసి నిబంధన ప్రకారం పూడ్చి వేశారు. పశు వైద్యాధికారులు జి గాయత్రీ దేవి, ప్రియాంక, మంజుషారాణి మాట్లాడుతూ పౌల్ట్రీ రైతులు అందరికీ కూడా 2009 జంతువుల వ్యాధి సంక్రమణ, అంటూ వ్యాధుల నివారణ చట్టం గురించి తెలియజేశారు. ఫీల్డ్ సిబ్బంది ద్వారా నోటీస్ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. తదుపరి ఇటువంటి అనాగరిక కార్యక్రమాలు నివారించడానికి దేవరాపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ యాక్ట్ ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశామన్నారు.

## వృద్ధులకు అందని రేషన్ సరుకులు?

**రావికమతం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో వృద్ధులు, మంచానికే పరిమితమైన పలువరకు ఆదివారం నాటికి రేషన్ సరుకులు అందలేదు. ఎండిఎం వాహనాలు రద్దు అయిన తర్వాత ప్రతి నెల 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వృద్ధులు ఇంటికి డీలర్లు వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మండలంలో సుమారు 100 నుంచి 150 మంది వృద్ధులకు బయోమెట్రిక్, ముఖ గుర్తింపు లు ఈపోస్ యంత్రానికి అనుసంధానం కాకపోవడంతో ఇంతవరకు వారు రేషన్ సరుకు నోచుకోలేదు. ఈ విషయమై సివిల్ సప్లై డిటి భాస్కర్ రావు వివరణ కోరగా ఈ సాంకేతికపరమైన ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయన్నారు. ఈ అవాంతరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆయా గ్రామాల వీఆర్వో బయోమెట్రిక్ తో వృద్ధులకు రేషన్ పంపిణీ చేయాలని డీలర్లకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

# తాచేరుపై సరైన కాజ్వే ఏర్పాటుకు మోక్షం ఎప్పుడు...

**- కాజ్వే కొట్టుకుపోయి నెల రోజులు కావస్తున్నా పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు - ప్రమాదమని తెలిసినా తాటి దుంగలపై రాకపోకలు సాగిస్తున్న స్థానికులు**



**బుచ్చయ్యపేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** వడ్డాది–విజయరామరాజుపేట గ్రామాల మధ్య బి.ఎన్ రోడ్డులో తాచేరుపై కాజ్వే కొట్టుకుపోవడంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వీరి రవాణా కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. తాచేరు కాజ్వే కొట్టుకుపోయి నెల రోజులు కావస్తున్నా ఆర్అండ్బి అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విజయరామరాజుపేట కోరుబిల్లి వారు తమ కల్లాల వద్ద తాచేరు నదిపై తాటి దుంగలతో వారధి ఏర్పాటు చేశారు. ఈ రెండు గ్రామాలకు చెందిన రైతులు పొలాలు, పశువుల పాకలకు దీని మీదుగానే వెళ్లాలి. పది మీటర్ల దూరం ఉండే తాచేరు నది దాటడానికి చుట్టూ 10కి.మీ. తిరిగి వడ్డాది రావాల్సి వస్తోంది. దీంతో ప్రమాదమని తెలిసినా తాటి దుంగలపై రాకపోకలు సాగిస్తున్నారు. ఏమాత్రం అదుపుతప్పినా నదిలో జారిపోక తప్పదు. కాజ్వే పక్కనున్న కాలువకు గండిపడటంతో సిమెంటు తూములు కూడా కొట్టుకుపోయాయి. కొన్నాళ్లుగా కురుస్తున్న వర్షాలకు తాచేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ సమయంలో పైన కర్రను పట్టుకుని తాటిదుంగల మీదుగా ఆ ఒడ్డుకు చేరాలంటే కాళ్లు వణుకుతున్నాయని మహిళలు, వృద్ధులు చెబుతున్నారు.

## బిజెపి జెపి నడ్డా సభకు తరలి వెళ్లిన బిజెపి కార్యకర్తలు

**మండల పార్టీ అధ్యక్షులు కొండ్రపు నాయుడు బాబు**



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** సారధ్యం ముగింపు సభకు మండలంలో బిజెపి కార్యకర్తలు తరలి వెళ్లారు. విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా ముఖ్యఅతిథిగా నిర్వహిస్తున్న సారధ్యం సభకు నాలుగు బస్సులలో బిజెపి కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కొండ్రపు నాయుడు బాబు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.. ప్రధానమంత్రి మోడీ పరిపాలన పట్ల ఆకర్షితులైన పలువురు బిజెపి సభ్యత్వం తీసుకున్నందుకు ముందుకు వస్తున్నారని. అన్నారు విశాఖపట్నంలో నడ్డా సభకు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చారని మండలం పార్టీ అధ్యక్షులు కొండ్రపు నాయుడు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జ్ రాజన సన్యాసినాయుడు, సరోజ రావు రాజు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

**గంజాయి రవాణాకు ఉపయోగించే**

## కాలి బాటలు గుర్తింపు



**రావికమతం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీలో గంజాయి రవాణాకు ఉపయోగించే నడకదారులను కొత్తకోట సిఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు. రోడ్డు మార్గాల ద్వారా గంజాయి రవాణా పై నిఘా ఉంచడంతో నడకదారుల లో కూలీలచే గంజాయి ని నెత్తిన పెట్టుకొని ఏజెన్సీ ప్రాంతం నుంచి దిగుమతి చేసుకుంటున్నారని సిఐ తెలిపారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అదేసాల మేరకు కాలిబాట దారులను డ్రోన్ కెమెరాతో చిత్రీకరిస్తున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఈ రహదారులపై కూడా నిఘా ఉంచుతమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎస్ఐ ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రులకు రాట వుడుపు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** గవరపాలెం లో జగన్నాథ స్వామి ఆలయం వద్ద ఈనెల 22 నుండి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శనివారం ఆలయం వద్ద రాట పూజ ముహూర్తం ఘనంగా నిర్వహించారు. కర్రి రమేష్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి వచ్చే నెల 2 తారీకు వరకు దేవి నవరాత్రు లో ప్రతిరోజు అమ్మవారికి కుంకుమ పూజలు ఉంటాయని తెలియజేశారు .మాజీ కౌన్సిలర్ బోడ్డెడ దుర్గలక్ష్మి, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కృషికి హ్యాట్సాఫ్

## :టిడిపి అధ్యక్షుడు విజయ్



**మునగపాక, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్ :** నేపాల్‌లో గత కొన్ని రోజులుగా జరిగిన అల్లర్లు, ఊహించని ఉద్రిక్త పరిస్థితులు, ప్రాణభయంతో జీవిస్తున్న వాతావరణం మధ్యలో చిక్కుకున్న తెలుగువారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచిన తీరు నిజంగా ప్రతి తెలుగు హృదయాన్ని గర్వపడేలా చేసింది. ఆ సమయంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలుగువారికి, ఒక్క ఫోన్ కాల్ ద్వారా మంత్రి నారా లోకేష్ స్పందించడం, భరోసా ఇవ్వడం, వెంటనే ప్రభుత్వ యంత్రాంగాన్ని అలర్ట్ చేయడం అభినందనీయమని మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ అన్నారు, ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ , అనంతపురం పర్యటనను సైతం రద్దు చేసుకుని, నేరుగా ఆర్టిజిఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వార్ రూమ్‌గా మార్చుకుని, రెండు రోజుల పాటు అక్కడే ఉండి క్షణక్షణం పరిస్థితిని పర్యవేక్షించారు. ఒకవైపు బాధిత కుటుంబాలతో నిరంతరం టచ్‌లో ఉండి వారికి ధైర్యం చెబుతూ, మరోవైపు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, ఇంకోవైపు ప్రత్యేక విమాన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, నారా లోకేష్ గారు చేసిన ఈ కృషి నిజంగా ఒక యజ్ఞంలా అనిపించింది. మిగిలిన వారందరినీ కూడా స్వరాష్ట్రానికి చేరుస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చి, తన మాట నిలబెట్టుకున్నారు. హూద్ హూద్ తుఫాను సమయంలో చంద్రబాబు పరిపాలన కళ్ళకు కట్టినట్లు చూసిన విశాఖ ప్రజలకు, అప్పుడు చూపిన పరిపాలనా పటిమ, ఈ రోజు నేపాల్ అల్లర్లలో లోకేష్ తక్షణ స్పందన ం తండ్రికి తగ్గ తనయుడని మరోసారి నిరూపించింది. నాడు ఉత్తరాఖండ్ వరదల సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఎలా సహాయం చేసారో, ఈ రోజు నేపాల్ ఘటనలో నారా లోకేష్ అదే మార్గంలో నడుస్తూ తెలుగు ప్రజలకు మరో ధైర్యాన్ని ఇచ్చారని, పెంటకోట విజయ్ అన్నారు.




## మహిళా సాధికారత సదస్సుకు హాజరైన జిల్లా ఎమ్మెల్యేలు



విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్14, మేజర్ న్యూస్ : రుపతిలో నిర్వహిస్తున్న తొలి జాతీయ మహిళా సాధికారత సదస్సుకు ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన మహిళా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సదస్సుకు హాజరైన వారిలో సాలూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, నెల్లిమర్ల లోకం మాధవి, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఉన్నారు.

## మల్లమ్మ చెరువు గండిని పూడ్చాలి



బొబ్బిలి, సెప్టెంబర్ 14: మేజర్ న్యూస్ : మల్లంపేట గ్రామంపై భాగంలో ఉన్న మల్లమ్మచెరువు శనివారం సాయంత్రం గండి పడిందని దానిని వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులు మరమత్తులు చేయాలని చెరువు ఆయుకట్ట మల్లంపేట రైతులు పోల జగన్, పోల వెంకటరమణ, కర్రి అప్పారావు, పెంట అప్పలనాయుడు తదితర రైతులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు ఈ చెరువు గండి పడిన సమాచారాన్ని ఇరిగేషన్ అధికారులకు, బొబ్బిలి మీడియాకు తెలిపారు. మల్లంపేట గ్రామ పై భాగం నుంచి ఇరిగేషన్ కాలువ పరిధిలో,కొత్తచెరువు, తమ్మినాయుడు చెరువు,మల్లమ్మచెరువు, ఉన్నాయని, శనివారం సాయంత్రం,మల్లమ్మచెరువు మధుములు, గట్టు చిదిలమై ఉన్నందున గండి పడిందని తెలిపారు. ఈ చెరువు కింద సుమారు 100 ఎకరముల ఆయుకట్ట భూములు కలిగిఉండి, ప్రస్తుతం వరిపంట పొట్ట దశలో ఉన్నందున ఈ చెరువు గండిని ఇరిగేషన్ అధికారులు వెంటనే నిర్మించి వరిపంటకు సమృద్ధిగా నీరు అందే విధంగా చెరువు మరమత్తులు చేయాలని కోరారు. గండి పడిన విషయాన్ని తెలుసుకున్న ఆయకట్టు మల్లంపేట రైతులు వెంటనే ఇసుక బస్తాలతో తాత్కాలిక మరమత్తులు చేసినట్లు తెలిపారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులు వెంటనే ఈ చెరువుయొక్క మధుములు, నిర్మించి పాత పద్ధతి మధుములు, విధానం బదులు లేటెస్టు మధుములు నిర్మించి ఆయుకట్ట భూములు పంటలు కాపాడాలని రైతులు కోరుకున్నారు.

# నరకప్రాయం రహదారులు





పూసపాటిరేగ, సెప్టెంబరు 14, మేజర్ న్యూస్ : మండలంలో ఉన్న ఆర్ అండ్ బి రహదారులు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీ గుంతలుగా మారి వాహన ప్రమాదాలకు నిలయంగా మారాయి. పూసపాటిరేగ జాతీయ రహదారి నుంచి కొవ్వాడ, గుంపం మీదగా వెళ్లే గోవిందపురం రహదారి పూర్తిగా పైపెచ్చులు శిథిలావస్థకు చేరి గోతుల భయంగా మారడంతో ప్రయాణికులు వాహనాలపై వెళ్లాలంటేనే భీతిల్లి పోతున్నారు. ఈ రహదారి మార్గం గుండా వెళ్లే వాహనదారులు నిచ్చే ఏదో ఒక ప్రమాదం జరుగుతూ ఆసుపత్రులకు వెళ్లాల్సిన ఏర్పడుతుందంటూ వాహనదారులు వాపోతున్నారు. రహదారి పూర్తిగా శిథిలావస్థగా మారినప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వాహన ప్రమాదాలను నివారించేలా రహదారులు మరమ్మత్తులను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.



# రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు

**– అవసమైనంత మేరకే యూరియాను వినియోగించాలి – పైడితల్లి అమ్మవారి పండగను ఘనంగా నిర్వహిస్తాం**

**– రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



విజయనగరం, సెప్టెంబరు 14, మేజర్ న్యూస్ : గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలను ఆకట్టుకున్నామని, త్వరలో రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు వస్తాయని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక బ్రాండ్ అని, ఆయన్ను చూసే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని కొనియాడారు. విజయనగరంలోని తమ క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ ఆదివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల జరిగిన దావోస్ సదస్సులో ప్రపంచ దేశాలను, పెట్టుబడుదారులను ఆకర్షించడంలో సఫలీకృతం అయ్యామని మంత్రి అన్నారు. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన సదస్సులో కూడా సత్ఫలితాలు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వ్యాపారవేత్తలు పెట్టుబడులు పెట్టేవిధంగా భరోసాను నింపిందని అన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌లో మరింతగా పెట్టుబడులను ఆకర్షించేందుకు కృషి జరుగుతోందని తెలిపారు.

ఇప్పటికే సుమారు 11 లక్షల కోట్ల పెట్టుబడులు సిద్ధంగా ఉన్నాయని, ఇవన్నీ కార్యరూపం దాల్చి ఫలితాలను ఇవ్వడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు. యువతకు ఉపాధి కల్పించేందుకు పెద్ద ఎత్తున ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. దీనిలో భాగంగానే గ్రామీణ ప్రాంత యువతను దృష్టిలో పెట్టుకొని ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మొత్తం 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని, వీటిలో ఇప్పటికే 50 పార్కులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో మరికొన్నింటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. 11పార్కుల్లో ప్లాట్ల కేటాయింపు కూడా జరుగుతోందని అన్నారు. రక్షణ రంగం, స్పేస్ టెక్నాలజీ, డ్రోన్స్ తదితర రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వివరించారు. మెరుగైన వైద్య సదుపాయాలను వీలైనంత త్వరగా ప్రజలకు అందించే లక్ష్యంతోనే వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయం, పోర్టులు, జాతీయ రహదారులు, భారీ ప్రాజెక్టులను పిపిపి పద్ధతిలో నిర్మిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వ హాయంలో వైద్య రంగం నిర్వీర్యం అయ్యిందని, మౌలిక సదుపాయాల కల్పన పడకేసిందని మంత్రి చెప్పారు. తమ పార్టీ హాయంలోనే గతంలో కూడా రాష్ట్రానికి అత్యధికంగా మెడికల్ సీట్లు వచ్చాయని చెప్పారు. ఆరోగ్య భీమా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని, దీనివల్ల ప్రతీఒక్కరికీ ఆరోగ్య భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో తాము మొదటునుంచీ ఒకే విధానంలో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీకి ఈ విషయంలో స్పష్టత లేదని, రోజుకో మాట చెబుతోందని అన్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం శుభకరమని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌ను అమలు చేశామని, రాష్ట్ర ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. అనంతపురంలో జరిగిన భారీ సభే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రానికి 50వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి చెప్పారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అధిక ంగా యూరియాను వినియోగించడం మంచిది కాదని అన్నారు. కేన్సర్, కిడ్నీ సమస్యలు తదితర వ్యాధుల విజృంభనకు కొంతవరకు అధిక యూరియా కారణమై ఉండవచ్చునని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన మేరకు మాత్రమే యూరియాను వినియోగించాలని రైతులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర కల్పవల్లి విజయనగరం పైడితల్లి అమ్మవారి పండుగను మునుపటి ఏడాదివలే ఈ ఏడాది కూడా భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్ తెలిపారు.

## దేవి నవరాత్రులకు సిద్ధమైన పోలిపల్లి

**– వేదమంత్రోచ్చారణ నడుమ పందిరిరాట**




భోగాపురం, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ : వేదమంత్రోచ్చారణ నడుమ దేవీ నవరాత్రి ఉత్సవాలకు పందిరిరాటను వేసి ఆధ్యాత్మిక సందడి వాతావరణం సంతరించుకుంది. ఆదివారం భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో దేవీ నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి పసుపు కుంకుమలను సమర్పిస్తూ పందిరి రాటను వేశారు. ఈ సందర్భంగా అమ్మ వారి ఆశీస్సులు గ్రామంపై ఉండాలని, ప్రతి కుటుంబానికి మంచి జరగాలని కోరుకుంటూ పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పృథ్వీ రాజ్, గాయత్రి. మామిడి. బాలకృష్ణ, కర్రోతు.అప్పలరాజు, కర్రోతు బంగారు నాయుడు, మామిడి.శ్రీను, చిదుము. శ్రీను, మండల.పైడిరాజు, సత్యవతి, బొబ్బాది కార్తిక్, లెంక అభి, కర్రోతు.చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాత బొబ్బిలిలో దేశమ్మ తల్లి వారాలు



బొబ్బిలి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ : పాత బొబ్బిలిలో ఆదివారం దేశమ్మ తల్లి వారాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులతో పాత బొబ్బిలి వారాలు సందర్భంగా దేశమ్మ తల్లి గుడిని దర్శించుకున్న ఏఎంసీ డైరెక్టర్ ఎం.రమాదేవి, కౌన్సిలర్లు చోడిగంజి రమేష్ నాయుడు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారాల సందర్భంగా పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ధర్మాన కృష్ణదాస్ మండిపాటు



నరసన్నపేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్: ప్రభుత్వ రంగంలో మెడికల్ కాలేజీల నిర్మాణం విషయంలో అప్పటి సీఎం వైయస్ జగన్ గొప్ప సంకల్పంతో ముందుకెళ్తే, ప్రస్తుత సీఎం చంద్రబాబు మాత్రం ప్రైవేట్ దళాలకు కట్టబెట్టే పీపీపీ ఒప్పందాలకు సిద్ధమవుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా విమర్శించారు. పైకి నష్టమేలేదంటూ జనం మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న చంద్రబాబు, అసలు వైయస్ జగన్ గారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తడబడుతున్నారని మండిపడ్డారు. ప్రైవేటీకరణ వల్ల పేదలు, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆయన హెచ్చరించారు. మెడికల్ కాలేజీలు, టీచింగ్ హాస్పిటల్స్ రాకపోతే ప్రాంతీయ ప్రజలు ఎలా ఇబ్బందులు పడతారో ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చర్చ జరగాలని కోరారు. వైయస్ జగన్ హయాంలో ప్రభుత్వ రంగంలో లభించిన ప్రయోజనాలను, ఇప్పుడు చంద్రబాబు నిర్ణయాలతో ఏవిధంగా కోల్పోతున్నామో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఇప్పటికే ప్రజల్లో చర్చ మొదలైందని, దాన్ని మరింతగా విస్తరింపజేస్తామని వెల్లడించారు. మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా చంద్రబాబు నిజ స్వరూపాన్ని ప్రజలకు స్పష్టంగా చెబుతామని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్రే కీలకం ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు, మీడియా సంస్థలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయి. ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడం, ప్రభుత్వ పనితీరుపై గమనిక పెట్టడం మీడియా యొక్క ధర్మం. ఇటువంటి పత్రికలపై కక్షసాధింపు చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ప్రభుత్వాలు వచ్చి పోతాయి కానీ ప్రజాస్వామ్యం శాశ్వతం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే స్వేచ్ఛా భావన, అభిప్రాయ స్వాతంత్ర్యం పరిరక్షించబడాలి. మీడియా స్వేచ్ఛను కుదించే ప్రయత్నాలు జరిగితే ప్రజల గొంతు మూయించినట్టే అవుతుంది. ప్రభుత్వం నిజంగా పారదర్శకంగా నడుస్తోందని భావిస్తే, విమర్శలను సహజంగా స్వీకరించి సమాధానం చెప్పాలి. కక్షసాధింపు, బెదిరింపు చర్యలు ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తాయి. అందుకే, ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టాలంటే పత్రికలపై కక్ష సాధింపు చర్యలు వెంటనే ఆపాలని ధర్మాన కృష్ణ దాస్ డిమాండ్ చేశారు.




## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



శ్రీకాకుళం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్: నేడు(సోమవారం ) ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in(మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారులు అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తల శిక్షణ

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గంలో యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీలుగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల విస్తరణకు రూపొందించిన ర్యాంపు పథకం ద్వారా చేపడతామని తెలిపారు ట్రెడ్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరిశ్రమల వ్యవస్థాపకత వృత్తి నైపుణ్యం పై పద్మావతి డిగ్రీ కళాశాల, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పై అంతస్తులో నరసన్నపేటలలో నెలరోజుల పాటు శిక్షణ ఉంటుందని అన్నారు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారు అర్హులు అర్హులని అన్నారు తెల్ల రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో ల ను. జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయానికి అందజేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు వివరాలకు సమన్వయకర్త అరుణ్ కుమార్ కు 9885117831 ను. సంప్రదించాలని సూచించారు.

## సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ శంకర్..



నరసన్నపేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని మారుతి నగర్ ఒకటి వీధిలో సిసి రోడ్, డ్రైన్ పనులను ఆదివారం సర్పంచ్ బుర్లి శంకర్, ఉప సర్పంచ్ కృష్ణ బాబు ప్రారంభించారు. నాలుగు లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధులు ఈ రోడ్డు నిర్మాణాన్ని కేటాయించినట్లు వీరు తెలియజేశారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిన సతీష్ వీధివాసులు పాల్గొన్నారు..

## వైయస్సార్సీపి నాయకునికి సత్కరించిన

# డాక్టర్ కృష్ణ చైతన్య



సారవకోట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్: వాండ్రాయి గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకటరావు ఇటీవల రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సంయుక్త కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా వైయస్సార్ సిపి యువ నాయకులు పోలాకి జడ్పిటిసి సభ్యులు డాక్టర్ కృష్ణ చైతన్య కు మబగాం గ్రామం క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కృష్ణ చైతన్య గెల్లంకి వెంకటరావును సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈయన గతంలో పలు పదవులు సర్పంచిగా సారవకోట మండల పరిషత్ ఎంపీపీ వైస్ ఎంపీపీ మరియు వైయస్సార్ సిపి ప్రభుత్వ హయాంలో పిఎసిఎస్ ప్రెసిడెంట్ గా పదవులు చేపట్టి ఉన్నారు ఈ కార్యక్రమంలో కొమ్ము సరియపల్లి మాజీ సర్పంచ్ గొర్లె ఢిల్లీ రావు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పోలాకి కేశవరావు సర్పంచ్ కేజే పురం గద్దిబోయిన గోవిందరావు యువ నాయకులు గెల్లంకి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కళింగ వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శిగా జామి వెంకట్రావు..



నరసన్నపేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణానికి చెందిన జామి వెంకటరావు శ్రీకాకుళం జిల్లా కళింగ వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శిగా ఆదివారం ఎన్నికయ్యారు. టిడిపి పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా ప్రారంభమైన వెంకట్రావు రాజకీయ జీవితం ఎంపీటీసీగా ఎంపిక కావడంతో ప్రజలకు నిరంతరము సేవలందించే రాజకీయ నాయకుడిగా మారారు. ఆనాటి నుండి నేటి వరకు టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలపై తనదైన శైలిలో ప్రతిస్పందిస్తూ ముందుకు సాగుతున్నారు. కళింగ వైశ్య సామాజిక వర్గ సమస్యల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. ఖచ్చితత్వాన్ని ప్రామాణికతగా తీసుకొని ముందుకెళ్లడం ఆయన వ్యక్తిత్వం, అటువంటి జామి వెంకటరావుకు కళింగ వైశ్య సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి లభించడం పట్ల స్థానిక టిడిపి నాయకులు, కళింగ వైశ్య సామాజిక వర్గ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఓ పి ఎస్ అమలకు సహకరించండి..



శ్రీకాకుళం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం కన్వీనర్ కె. శ్రీహరి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళంలో కేంద్ర మంత్రివర్యులు కే రామ్మోహన్ నాయుడును కలిసి కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపు చేయమని వినతి పత్రం అందించారు. కేంద్రమంత్రికి సవివరంగా విషయాన్ని తెలియజేయడం జరిగింది. కేంద్ర మంత్రివర్యులు స్పందిస్తూ అనేక రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ అయినటువంటి మెమో 57ను ఏ కారణంతో ఆంధ్రప్రదేశ్ లో అమలు చేయడం లేదో కనుక్కుంటానని, నారా లోకేష్ కి స్వయంగా అడుగుతానని,మీకు న్యాయం చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ఆర్థికంగా ఏమైనా ఇబ్బందులు ఉంటాయా అని ప్రశ్నిస్తే, ప్రభుత్వానికి ఆర్థికపరమైన భారం కలగదని ఒకవేళ పీఎఫ్ ఆర్ డి ఏ చట్టం నుండి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మెమో 57ను వర్తింప చేస్తూ పాత పెన్షన్ను మంజూరు చేయిస్తే, ప్రభుత్వానికే తిరిగి ఆర్థిక లాభం చేకూరుతుందని వివరించడం జరిగింది. కేంద్ర మంత్రి సైతం మన విషయం సవివరంగా తెలుసుకుని తప్పనిసరిగా ముఖ్యమంత్రి, నారా లోకేష్ కు ఈ అసెంబ్లీ సమావేశాల లోపే ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బలగ శ్రీనివాసరావు తో పాటు శ్రీకాకుళం జిల్లా కోకన్వీనర్ గురుగు బెల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కి జీవీఎంసీ కాంట్రాక్టర్ల వినతి



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్: దసరా పండక్కయినా పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలంటూ రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కి జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వినతినిచ్చారు. జీవీఎంసీ సాధారణ పద్దుల్లో భాగంగా గతేడాది ఆగస్టు నుంచి ఇప్పటి వరకు సుమారు రూ. 420కోట్లు బిల్లుల బకాయిలున్నాయని, వాటిలో కనీసం ఆరు నెలల బకాయి బిల్లులనయినా చెల్లించేలా చూడాలని కోరారు. ఇటీవల ఏపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఎంఎస్ఎంఈ ద్వారా డిస్కౌంట్ బిల్లుల పేరిట చెల్లింపులు చేసేందుకు అవకాశం ఇచ్చిందని, ఆ విభాగ సిబ్బంది కూడా సహకరిస్తామని చెప్పిన విషయాన్ని కాంట్రాక్టర్లు రాష్ట్ర మంత్రికి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే ఆ ప్లాట్‌ఫారం ద్వారా బిల్లులు జరిపించేందుకు ఇప్పటికే జీవీఎంసీ అదనపు కమిషనర్ తమ అనుమతి కోరారని, దీంతో చర్చల అనంతరం తామంతా జీవీఎంసీ అధికారులకు సమ్మతి తెలియజేశామని కాంట్రాక్టర్లు తెలియజేశారు. ఇలా కొంతశాతం బిల్లులందినా జీవీఎంసీ తదుపరి పనులకు ఉత్సాహం వస్తుందని, నగరాభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం ఎక్కువ ఉంటుందని స్పష్టం చేశారు. రాబోయేలో బిజినెస్ సమ్మిట్ అలాగే ఐ ఎఫ్ ఆర్ వన్ కార్యక్రమాలకి ఉత్సాహంగా పనిచేయడానికి జీవీఎంసీ అధికారులు సహకరించి కనీసం 6 నెలల బిల్లు అయినా చెల్లించాలని లేనిపక్షంలో పనులు చేయడం కష్టమవుతుందని కాంట్రాక్టర్లు వాపోయారు కార్యక్రమంలో జీవీఎంసీ కాంట్రాక్టర్స్ సంఘం అధ్యక్షులు పీవీవీ నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.సంజీవరెడ్డి, జి. సింహాచలం, మద్దాల రమేష్, సిరికి శ్రీనివాసరావు, షేక్ సిలార్ ఎస్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి ప్రముఖ న్యాయవాది 'మళ్ల తులసీరాం'

## పార్టీలోకి ఆహ్వానించిన ఏపీ బి జె పి అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

విశాఖపట్నం సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ : విశాఖ నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది మళ్ల తులసీరాం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరినట్టు ఆదివారం ఆ పార్టీ ప్రకటించింది. విశాఖ పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ సందర్భంగా మళ్ల తులసీరాంకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రధాని మోడీని ఆదర్శంగా తీసుకుని, బీజేపీకి ఆకర్షితుడినయ్యానని ఈ సందర్భంగా మళ్ల తులసీరాం పేర్కొన్నారు. తులసీరాం 1999నుంచి 2008 నుంచి ఎన్ఎస్‌యూఐలో పని చేశారు. ఆ సంఘం విశాఖ నగరాధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత అనకాపల్లి పార్లమెంటరీ సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మరో నాలుగేళ్లు పని చేశారు. పీసీసీ లీగల్ సెల్ సభ్యుడిగా 2015నుంచి 2017వరకు పని చేశారు. ఆ తర్వాత వైసీపీలో చేరి ఆ పార్టీ లీగల్ సెల్ సభ్యుడిగా కూడా పని చేశారు.



**యువజన సంఘం నేతగా....**

విద్యార్థి సంఘ నాయకుడిగా, యువజన సంఘం నేతగా మళ్ల తులసీరాం చాన్నాళ్లు పని చేసి అందరి మన్ననలు పొందారు. జీవీఎంసీ స్టాండిరగ్ కౌన్సిల్ (ఎమ్మెస్సీ)గా బాధ్యతలు తీసుకుని అనేక కేసుల్ని పరిష్కరించారు. విశాఖ నగరంలో ప్రముఖ న్యాయవాదిగా పేరొందారు. బీజేపీలో చేరిన సందర్భంగా మోడీ, అమిత్‌షాతో పాటు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్, పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు ఎంఎన్ పరశురామరాజు తదితరులకు మళ్ల తులసీరాం కృతజ్ఞతలు తెలియజేశారు.

# జీవీఎంసీ,విద్యుత్ శాఖ అధికారులు వాటా ఎంత..?

## ●జీవీఎంసీ కమిషనర్,విద్యుత్ శాఖ సిఎండి తక్షణం స్పందించాలి.. స్థానికుల డిమాండ్

## ●రోడ్డు వైండింగ్ తాటిపూడి పైప్ లైన్ ఆక్రమణకు సహకరించిన అధికారులను సస్పెండ్ చేయాలి



పెందుర్తి సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ : గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ జోనల్ కార్యాల యం8 పరిధిలో గల 95 వార్డులో పురుషోత్తపురం ప్రధాన రహదారి బి.ఆర్.టి రోడ్డు అనుకొని ప్రభుత్వ పాఠశాల ప్రక్కన అనుమతులకు విరుద్ధం గా జరిగిన అనాధికారిక నిర్మాణానికి రోడ్డు విస్తరణ కొరకు మిగిలి ఉన్న 25 అడుగులనులో తాటిపూడి పైప్ లైన్ మీద నిబంధనలకు విరుద్ధంగా భావన యజమాని కానీ స్థలం ప్రజలకు ఉపయోగపడవలసిన, ప్రభుత్వానికి సంబంధించిన 25 అడుగుల రోడ్డు వైండింగ్ ఆక్రమిస్తూ నిర్మాణం దాని స్టేర్ కేస్,ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ నిర్మించి ఉన్నారు,ఈ ఆక్రమణకు పూర్తిగా జీవీఎంసీ జోన్8 ఏసీపీ టీపివో పూర్తి సహాయ సహకారాలు అందించారు ఇప్పటికే పలు ఫిర్యాదులు ఈ ఆక్రమణ కొరకు ఇచ్చినప్పటికిని నిర్మాణదారునికి పూర్తి సహకారాలు అందించారని చెప్పవచ్చు ఈ అధికారులు ఫిర్యాదును సైతం బుట్ట దాఖలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా చట్టాలకు వ్యతిరేకంగా వీరు విధులు నిర్వహిస్తూ నిర్మాణదారునికి తాటిపూడి పైప్ లైన్ రోడ్డు వైండింగ్ ఆక్రమించుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ సహకారాలు అందించారు. రోడ్డు వైండింగ్లో ఏర్పాటు చేసిన కరెంట్ ట్రాన్స్ఫార్మర్కు సంబంధించిన పిల్లర్ పై విద్యుత్ శాఖ అధికారులు కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు.నియమ నిబంధనకు వ్యతిరేకంగా అధికారులే అవినీతిపరులకు కొమ్ము కాస్తూ ఉంటుంటే న్యాయము ఎలా జరుగు తుంది.



ఈ అవినీతికి సహకరించిన అధికారులు ఎవరున్నారు. వీరిని గుర్తించి నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహించిన అధికారులు సస్పెండ్ చేయాలని స్థానిక డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ రోడ్ వైరింగ్ ఆక్రమణ జరిగిన ప్రాంతాన్ని స్వాధీన పంచుకోవాలని తాటిపూడి పరిరక్షణ సమితి దీనిపై తక్షణం స్పందించాలని ఏపీపీడీసీఎల్ సీఎండీ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ను తొలగించాలని ప్రజలు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టలేని పక్షాన పెద్ద ఉద్యమం చేస్తామని ప్రజలు ప్రజా సంఘాలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ ఏపీఈపిడిసిఎల్ సిఎండి ఈ ప్రాంతాన్ని పర్యవేక్షించి సహకరించిన అధికారులపై తక్షణం చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని తాడి పూడి పైపులైన్ పరిరక్షించాలి స్థానికులు అధికారుల డిమాండ్ చేస్తున్నారు.

# తాటితురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ టీచర్‌ను సత్కరించిన స్కూల్ చైర్మన్



**భీమిలి రూరల్ సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** తాటితూరు హిందీ ఉపాధ్యాయునికి ఘన సత్కారం తాటితూరులో హిందీ బోధిస్తున్న టి.ఎస్.వి. ప్రసాద రావును జాతీయ భాష హిందీ దినోత్సవం సందర్భంగా ఈరోజు పాఠశాలలో పాఠశాల చైర్మన్ బుడుమూరు సోమేశ్వరరావు మరియు విద్యాకమిటీ మెంబర్స్ మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సత్కరించడం జరిగినదని పాఠశాల చైర్మన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ టీఎస్ ప్రసాదరావు గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి ఈ పాఠశాలలో పనిచేస్తూ హిందీని సులభమైన పద్ధతిలో బోధిస్తూ పిల్లల అభివృద్ధికి తోడ్పడుతున్నారని అలాగే దక్షిణ భారత హిందీ ప్రచార సభ యొక్క పరీక్షలు గత ఎనిమిది సంవత్సరాల నుంచి కట్టిస్తూ జాతీయ భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అందువలన ఆయనను సత్కరించుకోవడం మా బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. సన్మాన గ్రహీత ప్రసాదరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఉపాధ్యాయులు మరియు వివిధ ప్రభుత్వ సంస్థలు సన్మానించేసే వారనీ ఈసారి విద్యా కమిటీ, గ్రామ ప్రజల సత్కరించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు పి. మురళి ఇజ్జాడ రాజు, హిందీ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సుజాత, చంద్ర, లక్ష్మి , మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# పాఠశాలపై నిర్మించిన అనాధికారికి నిర్మాణం తొలగించండి

## జోన్5 అధికారులు అక్రమ నిర్మాణం తొలగించాలని తల్లిదండ్రులు ప్రజలు డిమాండ్



**మురళినగర్ సెప్టెంబర్ 14 మేజర్‌న్యూస్ :** మహావిశాఖ నగర పాలక సంస్థ పరిధిలోగల జోనల్ కార్యాలయము ఐదు మురళి నగర్ లో జరుగుతున్న టువంటి అణాధి కారిక నిర్మాణంపై అధికారులు స్పందించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు శాంతినికేతన్ స్కూల్ పై భాగంలో గల మరొక్క అంతస్థకు అనుమతులు లేవని నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణం జరిగిన కారణంగా ప్రజలు ఈ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు వ్యక్తిగత నివాసయోగ్యమైన వసతులతో కలిగిన నిర్మాణంలో జరుగుతుందని దానిపైన మరొక అనాధికారక నిర్మాణం జరగడం వలన రేపు జరగరాని అనర్థం జరిగితే మా పిల్లల భవిష్యత్తు ఏం అవ్వాలని తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు తక్షణమే మురళి నగర్ శాంతినికేతన్ స్కూల్ పైన జరిగిన అనాధికారిక నిర్మాణాన్ని తొలగించాలని తల్లిదండ్రులు ప్రజలు కమిషనర్ని డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**ఆరిలోవ, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ 13వ వార్డు, రామ కృష్ణాపురం గ్రామండా" బి.ఆర్ అంబేద్కర్ గ్రామ అభ్యుదయ సేవా సంఘం గ్రామకమిటీ ఆధ్వర్యంలో జెడిఎస్ హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహిం చారు. ఉదయం 6 నుంచి 110 మంది రోగులు బిపి, షుగర్ టెస్ట్ లు చేయించుకున్నారు. రిపోర్ట్స్ తగ్గ మందులు రాసి వాడే విధానాన్ని వివరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అవకాశాన్ని సద్వినియోగపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. డి ఎం ఓ లాలు సంతోష్ , మార్కెటింగ్ మేనేజర్ ఎ. అనిల్, ఇంచార్జ్ నర్సులు రేవతి,కే. సాయి, ల్యాబ్ ఇన్చార్ ఆర్ జి నాయుడు, రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు,కాకర గోవిందు, నల్ల సింహాచలం, చీకటి నాగేశ్వరరావు, మండల శ్రీరామ్, గాడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ భూములకు పంచాయతీ పన్ను..!!




**పద్మనాభం, సెప్టెంబర్ 14,మేజర్ న్యూస్ :** పద్మనాభం మండలంలో సర్కార్ భూములకు రెక్కలు వచ్చాయి.ఖాళీగా ఉన్న భూముల్లో నేడు అక్రమ కట్టడాలు పుట్టుకొచ్చాయి.అడిగే అధికారులు లేకపోవడంతో ప్రభుత్వ భూములు మాయ మావుతున్నాయి.మండలంలో ఎక్కడ చూసిన సర్కార్ భూములు మింగేసి భూ బకాసురులు రాబందుల వాలిపోయి ఆడ్డుగోలు కబ్జాలు చేస్తూ దర్జాగా అమ్మకాలు చేస్తున్నారు.అధికారుల అండదండలతో ఇంటి పన్నులు,విద్యుత్తు మీటర్లు వేసికొని తమ సొంత స్థలాల వ్యాపారులు చేస్తున్నారు. కృష్ణాపురం,పద్మనాభం,బి ఆర్ తాళ్లవలస పంచాయతీలు ఇనాం భూములు కలిగి ఉండటం,వెబ్ ల్యాండ్ రికార్డులలో ఈ పంచాయతీలకు సంబందించిన భూములు కనిపించకపోవటం అక్రమదారులు రెచ్చిపోతున్నారనే విమర్శలు నేడు వచ్చిపడుతున్నాయి.ముఖ్యంగా పద్మనాభం మండల కేంద్రానికి ఆమడదూరంలో ఉన్నటువంటి భూములన్నీ కృష్ణాపురం పంచాయతీ పరిధిలో ఉండటం చేత అక్రమదారుల కన్ను ఈ భూములుపై పడింది. చాలామంది.ఈ భూములలో గ్రహాలు నిర్మించుకోగా, వాళ్లకు పంచాయతీ నుండి పన్ను విధించి, కావలిసిన మౌలిక సదుపాయాలను స్వయంగా అధికారులే ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సర్వే నెంబర్ 1,కృష్ణాపురం పంచాయతీలో అనధికార కట్టడాలును జోరు పెరిగింది.

**అక్రమ కట్టడాలకు 2021 నుండి పన్ను నిలిపివేసిన పంచాయతీ..?**

కృష్ణాపురం పంచాయతీకి సంబందించి 2003 వ సంవత్సరంలో నిర్మించిన ఒక అక్రమ కట్టడానికి చాలా కాలం వరకు పంచాయతీ పన్ను వెయ్యలేదు. అయితే కొంతకాలం తర్వాత అవినీతి అధికారులు ఇక్కడకు రావడంతో ఆ అక్రమ కట్టడానికి అనుకూలంగా తీర్మానం రాసి, పంచాయతీ పన్ను వేయడం జరిగినట్లు తెలుస్తోంది. 2021 వ సం నుండి ఈ అక్రమ నిర్మాణానికి పంచాయితీ అధికారులే పన్ను నిలిపివేసినట్లు రికార్డుల్లో నమోదు ఉన్నట్లు భోగట్టా. దీనిపై పంచాయతీ కార్యదర్శిని, పంచాయతీ సర్పంచ్ సర్వే నెంబర్ 243లో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆ స్థలంలో కట్టడాలను నిర్మించారో దాని యొక్క సర్వే నెంబర్ 243 కాదని,సర్వే నెంబర్ 1, గవర్నమెంట్ స్థలం అని ఈ కారణం తోనే ఈ యొక్క అక్రమ కట్టడానికి పంచాయతీ పన్ను నిలిపివేసినట్లు సర్పంచ్ చెప్పడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది.చాలామంది కృష్ణాపురం పంచాయతీ పరిధిలో అక్రమంగా నిర్మాణాలను చేపట్టి, పంచాయతీ పన్ను కోసం పంచాయతీని సంప్రదించినప్పుడు, పంచాయతీ ఎవరికీ కూడా పన్ను వేయటం లేదని అధికారులే చెబుతున్నప్పటికి అనుకులమైన వ్యక్తులకు మాత్రం రెడ్ కార్పెట్ పరిచి మరి ఇంటి పన్నులు వేయడానికి సిద్ధమై పోతున్నారు.

**కొమ్ముకాచిన రెవెన్యూ అధికారులు?**

సర్వే నెంబర్ 1 ప్రభుత్వ స్థలంలో,తప్పుడు సర్వే నెంబర్ 243 వేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వెనుక అప్పటి రెవెన్యూ అధికారులు హస్తం స్పష్టంగా కనిపిస్తోంది.ప్రభుత్వ భూముల్లో జిరాయితి భూములు గా చూపించి రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా తప్పుడు సర్వే రిపోర్ట్ ఇచ్చినట్లు అనేక అభియోగాలు వినిపిస్తున్నాయి.

**ప్రమోషన్ మీద వెళ్తూ పన్ను వేసి వెళ్లేందుకు సిద్ధమైన సంబంధిత అధికారులు**

సర్వే నెంబర్ 1లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఒక తప్పుడు సర్వేనెంబర్ 243 గా మార్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో 2021 వ సం నుండి పంచాయతీ పన్నులు నిలిపివేసిందని సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ, ఈ యొక్క అక్రమ కట్టడాలకు పన్ను వేయడానికి సంబంధిత అధికారులు క్రింది స్థాయి అధికారులకు ఒత్తిడి చేస్తున్నట్లు కూడా వినికిడి. ముఖ్యంగా కొద్ది రోజులలో ప్రమోషన్ మీద వెళ్లేందుకు సిద్ధమైన ఈ సంబంధిత అధికారులు, వెళ్లే ముందు ఈ అక్రమ కట్టడాలకు మరలా పంచాయతీ పనులు వేయించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**అక్రమ కట్టడాలకు పంచాయితీ పన్ను వేయమని డిపిఓ ఒత్తిడి..?**

పద్మనాభం మండలంలో ఉన్న ఇటువంటి అక్రమ కట్టడాలకు కొన్ని పంచాయతీలలో ఇంటిపన్ను వేయకపోగా, మరికొన్ని పంచాయతీల్లో విచ్చలవిడిగా ఈ ప్రభుత్వం భూములలో నిర్మించినటువంటి అక్రమ కట్టడాలకు సంబంధిత అధికారులు లంచాలు తీసుకొని పంచాయతీ పన్ను ఇస్తున్నారు. ఇటువంటి తప్పులను సరి చేయవలసిందిగా జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) పద్మనాభ మండలం నుండి ఫిర్యాదులు అందుతుండగా, వాటిపై చర్యలు తీసుకోకపోగా, మండలంలో ఉన్నటువంటి సంబంధిత అధికారులకు పంచాయతీ పన్ను వెయ్యమని ఒత్తిళ్లు వస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఇటువంటి అక్రమ కట్టడాలకు పంచాయతీల నుండి పన్ను ఇవ్వకుండా, అక్రమ కట్టడాలను తొలగించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిందిగా మండలంలోని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆత్మరక్షణ ఆయుధం తైక్వాండో



**మధురవాడ, సెప్టెంబర్ 14: మేజర్ న్యూస్:** గ్రేటర్ విశాఖ మధురవాడ శిల్పారామం వేదికగా ఆంధ్రప్రదేశ్ ఆమెచ్చూర్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో వైజాగ్ ఆనంద్ తైక్వాండో అండ్ మార్షల్ ఆర్ట్స్ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి.

- **నగర పోలీస్ కమిషనర్‌శంఖా బ్రతా బాగ్చి**
- **విజయవంతంగా ముగిసిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు**

గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో రాష్ట్రం నలుమూలల నుండి విశాఖ, విజయ నగరం, శ్రీకాకుళం, తోపాటు ఉభయగోదావరి జిలాల్లైన ఈస్ట్ వెస్ట్ , రాయలసీమ నుండి కడప కర్నూల్, అన్నమయ్య చిత్తూరు తిరుపతి జిల్లాల నుండి సుమారు 200 మంది తైక్వాండో క్రీడాకారులు ఈ పోటీలలో తలపడ్డారు.బాల బాలికలకు వేరువేరుగా శరీర బరువు ఆధారంగా సబ్ జూనియర్ క్యాడెట్, జూనియర్ ,సీనియర్ విభాగాలలో ఈ పోటీలు జరిగాయి. ముగింపు వేడుకలకునగర పోలీస్ కమిషనర్ శంఖా బ్రతా బాగ్చి ముఖ్యఅతిథిగా విజేతలకు మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేశారు.యుద్ధ విద్యలు నేర్చుకోవడం వలన మంచి ప్రయోజనాలు కలుగుతాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలుకు మరింత అవసరమని అందులో టైక్వాండో అని అన్నారు.

# స్కూల్ పిల్లలకు పుస్తకాల పంపిణీ

**- వెలగపూడి ప్రతాప్ రుద్ర**



**ఆరిలోవ, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 11వ వార్డులో గల ఆరిలోవ సామాజిక భవనం లో ముస్తఫా ముస్లిమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె కాలేషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా వెలగపూడి ప్రతాప్ రుద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, అడ్వకేట్ అహ్మద్ పాల్గొన్నారు. అనంతరం మిలాదు దున్నబి పది హేనువందల సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులు కలుసుకొని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 250 మంది పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. 11వ వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుతు రావు, టిడిపి వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, టిడిపి సీనియర్ నాయకురాలు రేఖ జ్యోతి, అసోసియేషన్ ప్రతినిధులు అక్బర్ ఆలీ, మోహిద్దున్ , ఎస్.కె ఫిరోజ్ బాబు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి

- **సంక్షేమ వసతి గృహ సందర్శనలో రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య**
- **బీసీ బాలికల కళాశాల , జాతీయ బీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్**

**విశాఖ సిటీ ,సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. కృష్ణయ్య ప్రభుత్వ కళాశాల వసతి గృహ విద్యార్థినులను ఉద్దేశించి హితబోధ చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా బీసీ నాయకులు,అధికారులతో కలసి స్థానిక పాత పోస్టాఫీసు ఏరియాలోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల సంక్షేమ వసతి గృహాన్ని ఆదివారం సందర్శించారు. బిసి హాస్టల్లో పేద బిసి విద్యార్థులే ఎక్కువగా ఉంటారని చదువుపై దృష్టి సారించాలని ఎంపి చెప్పారు. పట్టుదలతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. హాస్టల్ పరిస్థితులను పరిశీలించిన అనంతరం విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించారు. వివిధ అంశాలపై విద్యార్ధులను ప్రశ్నలు అడిగారు. వసతి గృహాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, చదువు ఇతర పరిస్థితులపై ఆరా తీశారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చదువుకు ఎక్కువ సమయం కేటాయించాలని సూచించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఎప్పటి సిలబస్ అప్పుడే చదివేసుకోవాలని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకునేందుకు చిట్కాలు పాటించాలని చెప్పారు. వర్తమాన అంశాలపై తరువు అవ్వాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో స్కాలర్షిప్స్, మెస్ ఛార్జీల కోసం విద్యార్థినులు చెప్పిన అంశాలను ఆయన



శ్రద్ధగా విన్నారు. వసతి గృహంలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఏ సమస్య వచ్చినా అధికారులు లేదా స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా తమ దృష్టికి తీసుకురావొచ్చని కృష్ణయ్య చెప్పారు.సాంఘిక సంక్షేమ శాఖ డిడి, బీసీ వెల్ఫేర్ ఇన్చార్జి అధికారి కె. రామారావు, బీసీ నాయకులు పితాని ప్రసాద్, డా. జగదీష్, పరిపూర్ణచారి, వసతి గృహ అధికారులు జ్యోతి, శివ తదితరులు పాల్గొన్నారు

# నేడు కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్

## 1100 సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** నేడు విశాఖపట్నం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారు. ప్రజలు తమ సమస్యల అర్జీలను అందజేయాలని చెప్పారు. ఒకే విషయంపై అర్జీ ఇవ్వాలనుకుంటే గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును జత పర్చాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని కలక్టర్ చెప్పారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.కాల్ సెంటర్ ద్వారా 1100 సేవలను వినియోగించుకోవాలి కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీలు నమోదు చేసుకోవడానికి "మీకోసం డాట్ ఏపీ డాట్ ఇన్" వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందచేత



**సీతానగరం సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** మండలం కె.వెంకటాపురం గ్రామానికి చెందిన బుడితి సింహాచలం కుటుంబ సభ్యులకు 95,837 రూ.చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర చేతుల మీద అందజేశారు. ఈ ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నామని అన్నారు. అనంతరం లబ్ధిదారుడు మాట్లాడుతూ అనారోగ్యంతో అందుచేత బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు.తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల మహిళ సాధికార కమిటీల జాతీయ సదస్సులో

# పాల్గొన్న ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్) :** తిరుపతిలో ఆదివారం తిరుచానూరు సమీపంలోని రాహుల్ కన్వెన్షన్ వేదికలో తొలిసారి పార్లమెంట్, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల మహిళ సాధికార కమిటీల జాతీయ సదస్సులో రాష్ట్ర మంత్రివర్యులు మరియు సహచర శాసనసభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, పార్లమెంట్ మహిళా సాధికార కమిటీ చైర్ పర్సన్ పురందేశ్వరి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్, శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు పాల్గొన్నారు. ఈ జాతీయ సదస్సులో పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటు, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల మహిళ సాధికార కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర పంటల సాగుతో అధిక ఆదాయం

### వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు



**పాచిపెంట, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** బహుళ అంతర పంటలు సాగు విధానంతో రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు సూచించారు. మండలంలో పాంచాలి గ్రామంలో ఆదివారం అంతర పంటలు సాగు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో తిరుపతిరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ఏక పంట విధానాన్ని పాటించడం కంటే బహుళ అంతర పంటలు సాగు విధానాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా అధిక దిగుబడిని మరియు ఆదాయాన్ని పొందవచ్చునని అన్నారు. వరి గట్ల మీద కంది విత్తనాలను నాటిస్తూ పత్తి పంటలో అంతర పంటగా వేసుకోవచ్చునని తెలిపారు. అంతర్ పంటలు సాగు విధానంతో అదనపు ఆదాయం రావడమే కాకుండా భూమి బయట లోపల జీవవైవిధ్యం పెరిగి భూమి యొక్క భౌతిక స్థితి మెరుగుపడి పంటకు కావలసిన అన్ని పోషకాలు అందుతాయని తెలిపారు. వరి గట్ల మీద కంది విత్తనాలు నాటుకోవడం ద్వారా ఒక ఎకరా వరి గట్ల మీద నుండి కనీసం 100 కిలోల వరకు కంది పంటను పండించవచ్చునని తెలిపారు. వీటి సాగుకు ఎలాంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం నుండి ఉచితంగా పంపిణీ చేస్తున్న కంది విత్తనాలను నాటుకుంటే సరిపోతుందని తెలిపారు. గట్ల మీద కంది విత్తనాలు నాటడం ద్వారా వేరే వ్యవస్థ భూములోనికి వెళ్లడం వలన గట్లు కూడా స్థిరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్ కృష్ణ మరియు ప్రకృతి సేద్యం ఉద్యోగులు పాల్గొన్నారు.

# వరి పంటకు ఆశించిన కుళ్ళు తెగులు...

- ఆందోళనలో అన్నదాతలు
- తెగుళ్ల విషయం తెలియని పరిస్థితిలో వున్న వ్యవసాయ శాఖ
- పొలాల్లో పర్యటించని వ్యవసాయ శాఖ సిబ్బంది
- గ్రామాల్లో మొక్కుబడిగా పొలం పిలుస్తుంది కార్యక్రమం
- వ్యవసాయశాఖ అధికారుల తీరుపై రైతులు తీవ్ర అసంతృప్తి





గరుగుబిల్లి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్:ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి పంటలు పండి స్తున్న రైతులకు పలు రకాల తెగుళ్లు ఆశించ కుండా ఉండేలా ముందు జాగ్రత్త చర్యగా వ్యవసాయ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు పొలాల్లో పర్యటించి తగు సూచనలు,సల హాలు అంద జేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు తమ కనీస బాధ్య తను విస్మరిస్తున్నారు.పలు గ్రామ సచివాలయాల పరిధిలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఏదో విధులకు వచ్చామా వెళ్ళామా అన్న చందంగా వ్యవహా రిస్తున్నారు తప్ప పంట పొలాలను పరిశీలించి తెగుళ్లపై రైతులకు సూచనలు,సలహాలను అందజేయక పోవడం పట్ల వ్యవసాయ శాఖ సిబ్బంది పనితీరుపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పంట పొలాల్లో ప్రస్తుతం వరి పంటలు ఉన్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వ్యవ సాయ శాఖ అధికారులు పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచ నలు, సలహాలు అంద జేయాల్సి ఉంది.అయితే ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు విధిగా పంట పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు,సలహాలు అందజేస్తే కొంతమేర తెగుళ్లు బెడద తగ్గే అవకాశం ఉంది.అయితే ప్రస్తు తం గరుగుబిల్లి, ఉద్దవోలు, రావు పల్లి,బురదవెంకటాపురం, కొత్తపల్లి, ఉద్దవోలు, గొట్టివలస, తదితర గ్రామాల్లోని వరి పంటలకు కుళ్ళు తెగులు, పీకపురుగు తదితర తెగు ళ్లు ఆశించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాల్లో పర్య టించి తగు సూచనలు సలహాలు అందజేయకపోవడంతో ప్రస్తుతం ఆయా గ్రామాలకు చెందిన రైతులు తమకు ఉన్న పరిజ్ఞానం మేరకు కుళ్ళు తెగులు, పీక పురుగు నివా రణకు పురుగు మందులను పిచికారి చేస్తున్నారు.ఎన్నో వ్యయ ప్రయాసల కు ఓర్చి పండిస్తున్న వరి పంటలకు తెగుళ్ళు బెడద కారణంగా అన్న దాతలకు ఆదనంగా మదుపులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా గాడిచర్ల జయంతి



**పాలకొండ సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** పాలకొండ శాఖా గ్రంధాల యంలో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు గ్రంథాలయ ఉద్యమకారుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలిత గాడి చర్ల హరి సర్వోత్తమరావు చిత్రపటానికి ఉత్తరాంధ్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఐక్య వేదిక సంఘం కన్వీనర్ నూతలపాటి భరత్ భూషణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాడిచర్ల హరిసర్వోత్తమరావు 1883 సెప్టెంబర్ 14వ తేదీన జన్మించారని స్వాతంత్ర సమరయోధునిగా ఉంటూ గ్రంధాలయఉద్యమానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఇతను గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 13 వార్డు కౌన్సిలర్ భాసూరు కాంతారావు, వార్డు అడ్మిన్ శివ, కె.షణ్ముఖ రావు,జి. దుర్గారావు, సింహాచలం, పి.మధుసూదన రావు, మహేష్ , డి.శ్యామల రావు, ఇంచార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు,గ్రంథాలయ సహాయకుడు ఈశ్వర్ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య పీఠంలో భానుసప్తమి పూజలు





**పార్వతీపురం, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ సూర్య పీఠంలో భానుసప్తమి సందర్భంగా విశేష అర్చనలు సప్త సూర్య నమస్కారములు , తృచ సౌరారుణ పారాయణలు, నారాయణ సూక్త, విష్ణుసూక్త, ఆయుస్సూక్త రుద్రమన్యుసూక్త సకలదేవతా మంత్ర హవనములు జరిగాయి.భాస్కరభట్లకు సన్మానము మధురగాయక, జాతీయ స్థాయి ఉత్తమ గాయకులచేత బహుసత్కారములు పొందిన ఉభయతెలుగు రాష్ట్రాలలో వేలాది వేదికలపై తన గానామృతమును పంచి, నాటకరంగ పద్య గానకళా ప్రతిభచే ఉత్తరాంధ్ర కే ఎంతోగుర్తింపు తెచ్చిన శ్రీ సూర్యపీఠ ఆస్థాన పండిత గాయకులు శ్రీ భాస్కరభట్ల సత్యప్రసాద్ శర్మకి దుశ్శాలువతో సౌరయాగశాలలో సత్కరించారు. అనంతరం సూర్యభగవానుని ప్రతిమ, కళ్యాణ శేషవస్త్రం, లక్ష్మీనారాయణ యంత్రాన్ని అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి బహూకరించారు. ఈ కార్యక్రమములో వే.వివేకానంద శర్మ, వే.నీలకంఠ శర్మ, వే.బదరీ శర్మ, దా.ఉమా శర్మ, కేశవ శర్మ, హర్ష శర్మ, దివాకర శర్మ, టి.ఆర్.కె.శర్మ తదితరులు వైదిక సహకారం అందించారు. అనంతరం బాల భాస్కర ఋషివాటికలో నారాయణ సేవ జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బకాయిల వసూళ్లకు ప్రత్యేక బృందాలు

## – అవసరమైతే బకాయిదారుల ఆస్తుల వేలం – రంగం సిద్ధం చేసిన డీసీసీబీ అధికారులు






**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 14: మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పరిధిలో మొండి బకాయిలను వసూలు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. అత్యధికంగా బకాయిలు ఉన్న ఎనిమిది బ్రాంచ్ ల్లో బకాయిలను వసూలు చేసేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే బకాయిదారుల జాబితాను తయారు చేసిన అధికారులు జప్తు నోటీసులను జారీ చేసినా చాలామంది రుణ గ్రహీతలు ఖాతరు చేయడంలేదు. దీంతో విసిగి వేసారిన బ్యాంకు ఉన్నతాధికారులు గత్యంతరం లేని పరిస్థితుల్లో బకాయిదారుల ఆస్తులను వేలం వేసేందుకు న్యాయపరమైన చర్యలకు ఉపక్రమించారు. జిల్లాలో 89 కోట్ల రూపాయల పారుబాకీలు పేరుకుపోయాయి. ఈ బాకీలను చెల్లించాలని రుణ గ్రహీతల చుట్టూ సంబంధిత సహకార బ్యాంకు అధికారులు కాళ్లు అరిగేలా తిరుగుతున్నా రాజకీయ పలుకుబడితో బకాయిలు చెల్లించకుండా తప్పించుకుంటున్నారు. దీంతో బకాయిదారుల ఆస్తులను వేలం వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా 4350 మంది బకాయిదారులకు నోటీసులు జారీ చేశారు. పారు బాకీలు మరోవైపు బ్యాంకు నిరర్థక ఆస్తుల విలువ (ఎన్ పి ఎ) శాతం పెరిగిపోతోంది. దీంతో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. 2025 మార్చి 31వ తేదీ నాటికి 4.96 శాతం ఉన్న ఎన్ పి ఎ, జూన్ నాటికి 5.42 శాతానికి పెరిగింది. బ్యాంకు లాభాల బాటలో నడుస్తున్నా పెరుగుతున్న నిరర్థక ఆస్తుల విలువ వల్ల బ్యాంకు అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో పారుబాకీలను వసూలు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో రికవరీ చేయాలని నిర్ణయించారు.

**మొండి బకాయిలు చెల్లించని వారి ఆస్తుల వేలం :** జిల్లాలో పారుబాకీలను చెల్లించని బకాయిదారుల ఆస్తులను వేలం వేస్తామని డీసీసీబీ సీఈఓ చిప్పాడ ఉమామహేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించి న్యాయపరంగా ఇబ్బందులు లేకుండా మొండిబకాయిదారు లందరికీ నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఇప్పటికే జప్తు నోటీసులను జారీ చేశామన్నారు. చాలామంది రుణ గ్రహీతలు స్పందించకపోవడంతో బకాయిదారుల ఆస్తులను వేలం వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## బాడంగి మండలంలో

# జిల్లెడు ద్రావణం తయారీ



**బాడంగి, సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్) :** మండలంలోని బాడంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్టు వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం రైతులు కె.అప్పలస్వామి, స్వాతి తదితరుల సమక్షంలో 100 లీటర్ల జిల్లెడు ద్రావణం తయారు చేసారు. ఈ ద్రావణం మూడు రోజుల్లో సిద్ధమవుతుందని, తదుపరివరి పొలాల్లో పొట్ట దశలో పిచికారి చేయడం వల్ల పంట చేలు నల్లబడటానికి తోడ్పడటమే కాకుండా ఫొటోస్ (రోగాలు) ఆగిపోతాయి. పంట పెరుగుదల మెరుగుపడుతుంది అని సత్యనారాయణ రైతులకు వివరించారు.అలాగే కొంతమంది రైతులకు పలు పత్ర ద్రావణం పంపిణీ చేయగా, మరికొంతమంది రైతులకు వరి గట్లపై కూరగాయ విత్తనాలు వేసుకోవడానికి విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాట రైతులు, ఎస్ హెచ్ జి.మహిళలు, ఐసిఆర్పి రామలక్ష్మి, ఎఫ్ఎస్ బి.గౌరీ హాజరయ్యారు.

# శిథిలావస్థలో ఉన్న బాడంగి పిఎసిఎస్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బేబీ నాయన





**బాడంగి, సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్) :** బాడంగి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత దశాబ్ద కాలంగా శిథిలావస్థలో ఉన్న పిఎసిఎస్ కార్యాలయ భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే బేబీ నాయన స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలతో కలిసి పరిశీలించారు. కార్యాలయం పనికిరాకుండా పోవడంతో ప్రస్తుతం బాడంగి పాత ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహించవలసి వస్తోందని గ్రామస్థులు ఎమ్మెల్యేకు వివరించారు. అందువల్ల నూతన పిఎసిఎస్ కార్యాలయ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

తరువాత ఎమ్మెల్యే గ్రామంలోని పలువురు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల మరణించిన షేక్ అమీర్ సాహెబ్, చింతాడ అప్పారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చాలాకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కండి గవరయ్య కుమారుడు రామారావు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అదేవిధంగా కీర్తిశేషులు, రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ చతపతి మనవడు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, వైస్ మండలాధ్యక్షులు సింగిరెడ్డి భాస్కర్‌రావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎల్.సత్యం, గ్రామ పంచాయతీ సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ సభ్యులు దేవరపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు, అడ్వకేట్ గుణుపూరు స్వామి నాయుడు, గెస్ట్ అధ్యాపకులు గుణుపూరు శ్రీనివాసరావు, మరడాన గాంధీ, చల్ల క్రిష్ణతో పాటు గ్రామ పంచాయతీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# నేటి విద్యుత్ ఉద్యోగుల దశల వారీగా పోరాటాలు

## – నేడు, రేపు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్14, మేజర్ న్యూస్ :** విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి దశల వారీ పోరాటాలు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) జిల్లా చైర్మన్ సురగాల లక్ష్మణ్ తెలిపారు. దీనిలో భాగంగా సోమ, మంగళవారాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామని చెప్పారు. అలాగే 17,18 తేదీల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నాలు చేస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో 19,20 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు, 22వ తేదీన జిల్లా కేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్స్‌కో యాజమాన్యం స్పందించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని ఆయన హెచ్చరించారు.

# గాడిచర్ల హరిసర్వోత్తమరావు 142 వా జయంతి వేడుకలు ఘనం



**తెర్లాం, సెప్టెంబరు 14 మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు గ్రంథాలయ ఉద్యమ నాయకుడు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు 142 వా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకు ఇష్టం అన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముందుగా గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఫోటోకి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సి.హెచ్.కృష్ణ మూర్తి మాట్లాడుతూ ఈయన 1883 సెప్టెంబరు 14న కర్నూలులో జన్మించారు.

రాజమండ్రిలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశ ప్రజలు కోసం స్వాతంత్ర సమర యోధుడు అయ్యారని కొనియాడారు. అలాగే రాజమండ్రిలో బిపన్ చంద్రపాల్ చేసిన ప్రసంగానికి ఆకర్షితుడై మరింత ఉద్యమ స్ఫూర్తి తో వందేమాతరం బ్యాడ్జీలు ధరించి తరగతులకు వెళ్లారు. అలాగే ఆంధ్రదినపత్రిక సంపాది కులుగా పనిచేశారని గ్రంథాలయ ఉద్యమ పోరాట లో భాగస్వాములయ్యారు అని కొనియాడారు. 1928 లో నంద్యాలలో డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ అధ్వర్యంలో జరిగిన దత్తమండలానికి రాయలసీమ అను పేరు నామకరణ చేసిన మహనీయుడు గా అభివర్ణించారు. అనంతరం 1930లో రాజకీయ ప్రస్థానం నుంచి వైదొలగి గ్రంథాల యోద్యమం వయోజన విద్యా రంగంలో అడుగు పెట్టారని దాంతో ఆయన జీవితం ముగిసిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నేమాలాం క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కెవి స్సు.ఎ.శ్రీనివాస రావు పాఠకులు విద్యార్థులు పిల్లలు పాల్గొన్నారు.

## నకిలీ వరి విత్తనాలతో పంట నష్టపోయిన

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** నాసిరకం, కల్తీ వరి విత్తనాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఎస్.గోపాలం, జిల్లా కార్యదర్శి బి.రాంబాబు డిమాండ్ చేశారు. రాజాం మండలం గడ్డిముడిదాం గ్రామంలో నాసిరకం, కల్తీ వారి విత్తనాల వల్ల నష్టపోయిన పంట లు పరిశీలించారు.

గుడిముదాంలో సుమారు 150ఎకరాలు, మిగతా గ్రామాల్లో 350ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేలు నష్టపరిహారం ఇప్పించాలని ,విత్తన కంపెనీ, డీలర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లోకవరపు అదినారాయణమూర్తి గునుపూరు వెంకటరమణ, చింత గౌరీనాయుడు, చీకటి మాధవరావు, కల్లెపిల్లి తిరుపతి రావు, నడిపిల్లి రాములు, చింత శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యు వారి హాఫ్ సారీ కార్యక్రమంలో సిరి సహస్ర (సిరమ్మ)



**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్** : గజపతినగరం నియోజక వర్గం లోని, జామి మండలం లోని, కుమారాంకు చెందిన కొయ్యు సత్యనారాయణ, శాంతిల కుమార్తె చి॥వి॥సిరి హాఫ్ సారీ కార్యక్రమం శ్రీ దేవి కన్వెన్షన్‌లో జరిగే కార్యక్రమానికి ఉమ్మడి విజయ నగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వై.యస్.ఆర్.సీ.పి సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) పాల్గొని వారి కుమార్తె చి!!వి. సిరి ని ఆశీర్వదిస్తూ చీర, రవిక, పసుపు, కుంకుమలు అందించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యమైన లీడర్స్, స్థానిక నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివస్



**లక్క వరపు కోట, సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్)** : మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో ఆదివారం హిందీ దివస్ ఉత్సవాన్ని హెచ్‌ఎం జామి అప్పలనాయుడు అధ్యక్షులుగా హిందీ ఉపాధ్యాయులు కామేష్‌అలాగే ఉపాధ్యాయిని ఉమల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ సాహిత్యం కి సంబంధించిన పలు పద్యాలు గీతాలు ఆలపిస్తూ నృత్యం చేశారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు హిందీ దివస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు సెప్టెంబర్ 14 1949 నా పార్లమెంట్ లో హిందీ ని రాష్ట్ర భాషగా ప్రకటించి హిందీ భాష లోనే కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యకలాపాలు జరుగుతాయని రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 లో హిందీ భాష రాజ బాషగా చేర్చడం జరిగింది అని అప్పటి నుంచి ప్రతి ఏడాది హిందీ దివస్ నిర్వహించడం జరుగుతుందని హిందీ మాట్లాడే ప్రజలు మన దేశంలో అధిక రాష్ట్రాలలో వున్నందున ఈ నిర్ణయం తీసుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొట్యాడ జడ్పీ హైస్కూల్ కొట్యాడ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కొలత... తీరని కలత

- ఓవైపు కల్తీ మరోవైపు కొలతల్లో తేడాలు - వేయింగ్ మిషన్ల ట్యాంపరింగ్ తో మోసం
- ఇష్ట రాజ్యంగా పెట్రోల్ బంకుల నిర్వహణ - ధనార్జనే ధ్యేయం
- కానరాని సౌకర్యాలు, సేవలు - మంచినీటి సౌకర్యం లేని బంకులెన్నో
- అధికారుల తూతూమంత్రపు తనిఖీలు





**భోగాపురం, సెప్టెంబర్ 14: మేజర్ న్యూస్** : భోగాపురం మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంకుల్లో కల్తీ యథేచ్ఛగా అవుతుందన్న ఆరోపణలు తారాస్థాయికి చేరుతున్నాయి. గత రెండు రోజుల క్రితం ఓ బంకులో బుల్లెట్ వాహనంలో కొట్టిన పెట్రోల్ లో నీరు కలిసిందంటూ చేసిన ఆరోపణలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఇదే బంకులో గత ఆరు నెలల క్రితం డీజిల్ లో నీరు కల్తీ అయినట్లు భారీ ఆరోపణలు వినిపించడమే కాదు వాహన చోదకులు సైతం బంకుపై ఏకరువు పెట్టారు. దీంతో చేసిన తప్పుకి ఆయా వాహన యజమానికి భారీ మూల్యం చెల్లించుకున్నట్లు సమాచారం. అక్కివరం సమీపంలో ఉన్న ఓ బంకు ఇదే ఆరోపణలకు గురై నేడు మూతపడిన పరిస్థితి తెలిసినప్పటికీ కొందరు బంకు యజమానులు ఎందుకో కల్తీతో ధనార్జనే ధ్యేయంగా వెళ్తున్నారు. ఓవైపు పెట్రోలు కల్తీ మరోవైపు కొలతల్లో తేడాలు అంతేకాకుండా కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం.. ఇది జిల్లాలోని అధిక శాతం పెట్రోలు బంకుల్లో పరిస్థితి ఎక్కడ నిబంధనలు పాటించిని దాఖలాలు కనిపించవు త్వరగా గమ్యం చేరాలని వినియోగదారుడి ఆరాటం.. అవగాహన లోపం.. బంకుల యాజమాన్యాలకు కలిసివస్తోంది. ఇదే కల్తీకి నిబంధనలు పాటించకపోవడానికి ఊతమిస్తుంది.

ముఖ్యంగా పెట్రోల్ డీజిల్ అమ్మకాల్లో ఎక్కువగా మోసం జరుగుతోంది జిల్లా వ్యాప్తంగా 140కు పైగా పెట్రోల్ బంకులు ఉన్నాయి. రోజుకు సగటున 2 లక్షల లీటర్ల పెట్రోల్, 3.2 లక్షల లీటర్ల డీజిల్ విక్రయాలు జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. జిల్లాలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్ బంకుల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. భోగాపురం పూసపాటిరేగ మండలాల్లో హైవే వెంబడి దాదాపు 15 కు పైగా బంకులు ఉన్నాయి. ఇందులో నిబంధనలు పాటించేవి కొన్ని మాత్రమే వినియోదారులకు కనీస సౌకర్యాలు ఉండవు కనీసం గాలి కొట్టే యంత్రం బంకుల వద్ద కనిపించదు.

**తనిఖీల ఊసే లేదు** : వాస్తవానికి ఏరోజుకారోజు బంకులు వద్ద పెట్రోల్ డీజిల్ ధరలను ప్రదర్శించాలి పెట్రోల్ డీజిల్ లో నాణ్యత కొరవడితే ఏ అధికారికి ఫిర్యాదు చేయాలి ఎవరిని సంప్రదించాలి వంటి ఫోన్ నెంబర్లు వివరాలు నోటీస్ పోటీలో ఉంచాలి. కానీ కొద్ది బంకుల్లోనే ఇటువంటివి పాటిస్తున్నారు వాస్తవానికి తమ పరిధిలో ఉండే బంకులకు తూనికలు కొలతల శాఖ అధికారులతో పాటు స్థానిక రెవిన్యూ సిబ్బంది నిత్యం తనిఖీ చేయాలి. సంబంధిత ఆయిల్ కంపెనీ ప్రతినిధి సైతం సందర్శిస్తుండాలి. పెట్రోల్ డీజిల్ నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షిస్తుండాలి కానీ ఇవేవీ జిల్లాలో జరగడం లేదు అసలు తనిఖీలే ఉండవు ఎక్కడైనా ఆరోపణలు వచ్చినా వాహనదారుల నుంచి ఫిర్యాదులు వచ్చిన అధికారులు హడావిడి చేస్తున్నారే తప్ప పరిస్థితిలో మార్పు రావడం లేదు. అసలు జిల్లాలో తూనికలు కొలతల శాఖ ఒకటి ఉందన్న విషయమే తెలియడం లేదు బయటకు సిబ్బంది కొరత అని సంబంధిత అధికారులు చెబుతున్నారు కానీ నెలనెలా మామూలు అందడం వల్లనే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**అంతా మోసం** : కొన్ని పెట్రోల్ బంకుల యాజమాన్యాలు ఎలక్ట్రికల్ వేయింగ్ మిషన్లను ట్యాంపరింగ్ చేస్తున్నాయి. లీటర్ పెట్రోలుకు 100 నుంచి 200 మిల్లీమీటర్ల వరకు పక్కదారి పట్టిస్తున్నాయి. బంకుల వద్ద కనీస నిబంధనలు పాటించడం లేదు ఏ రోజుకు ఆరోజు పెట్రోల్ డీజిల్ ధరలను ప్రదర్శించాల్సి ఉన్న ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. కొన్ని బంకుల్లో కల్తీ జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి కానీ చర్యలు శూన్యం వందలాది బంకులు ఉన్న జిల్లాలో ఈ ఏడాది కేవలం పదుల సంఖ్యలో మాత్రమే నమోదయా అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

పెట్రోలు డీజిల్ ధర అమాంతం ఆకాశానంటింది. ఇదే సమయంలో కల్తీ తూకాల్లో తేడాలతో వినియోగదారుడు కుదేలవుతున్నాడు. బంకులు అందుబాటులో లేని చోట విడిగా విక్రయాల పేరిట భారీ దోపిడీ జరుగుతోంది. లీటరు పెట్రోలుకు అదనంగా రూ. 30 తీసుకుంటున్నారు. పైగా దీంట్లో కల్తీ చేస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనివలన వాహనాల ఇంజన్లు పాడవుతున్నాయి.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వానికి నివేధించాలి

### - ఎమ్మెల్యే బేబి నాయనకు ఏపిటిఎఫ్ వినతి



**బొబ్బిలి, సెప్టెంబర్ 14: మేజర్ న్యూస్** : సుదీర్ఘ కాలంగా సమస్యల పరిష్కరించకుండా ప్రభుత్వం ఉదాసీనత చూపిస్తున్నదని ,సమస్యలను ప్రభుత్వానికి నివేదించి రానున్న శాసన సభ సమావేశాల్లో చర్చకు పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏపీటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె రాజు కోరారు. ఏ పి టి ఎఫ్ నిర్వహిస్తున్న నిరసన వారంలో లో భాగంగా ఆదివారం బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు బేబీ నాయనకు ఆయన కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.

తఈ సందర్భంగా పెండింగులో ఉన్న 4 డిఎలను, సిపిఎస్‌ను రద్దు చేసి మెమో నెం.57ను తక్షణం అమలు చేయాలని, 12 పి అర్ సి నియామకం, ఐఅర్ ప్రకటన చేయాలని చెల్లించాల్సిన అన్ని బకాయిలు చెలించాలని, ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలన్న తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందిస్తూ గౌరవ ముఖ్య మంత్రి వారి దృష్టి లోకి తీసుకెళ్ల వలసినదిగా కోరారు. మెమోరాండం అందించిన వారిలో జిసిహెచ్ జి.శర్మ, నాగురు రమేష్, యు.మన్మధరావు, ఏ అప్పారావు, ఏ చెంచు నాయుడు, అర్ ఎన్ రాజు తదితరలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం

- గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు - గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహిం చారు. ఈసందర్భంగా చదవడం మాకిష్టం కార్య క్రమంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంధా లయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నా యని వీటిని చదువుకోవాలని కోరారు.పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిం దన్నారు. ప్రస్తుతంనిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొ న్నారని గ్రంథాలయం నిర్వాహకులు మధు సూదనరావు తెలిపారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# పేదింట ఉడకని కందిపప్పు..!

**– రేషన్ షాపులలో కందిపప్పు కోత – ప్రభుత్వం తీరుపై కార్డుదారులు తీవ్ర అసంతృప్తి**

**– కిలో కందిపప్పు 150 రూపాయలు పైన – కొనుగోలు చేయలేక పేదలు ఇక్కట్లు**



**రేషన్ కార్డుదారులకు వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాయితీ కందిపప్పు సరఫరాను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాత్కాలికంగా పునర్దించింది ప్రజల్లో ఆనందం వ్యక్తం అయింది అయితే కందిపప్పు పంపిణీ కేవలం రెండు నెలలకే పరిమితమైంది.**

**ప్రస్తుతం కందిపప్పు సరఫరా పూర్తిస్థాయిలో నిలిపివేశారు. వీటితో పాటు గోధుమపిండి జొన్నలు రాగి సరఫరా కూడా ఆగిపోయింది కేవలం బియ్యం చక్కెర(డీలర్ల చేతివాటంతో పూర్తిస్థాయిలో అందని పరిస్థితి) కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుంది బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు 180 రూపాయల వరకు పలుకుతుంది చేసేది లేక పేదలు కందిపప్పుకు దూరం అవుతున్నారు.**

**సీతానగరం సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** రేషన్ కార్డుదారులకు కందిపప్పు అందని ద్రాక్ష అయింది పండగలకు సైతం పేదింట పప్పు ఉడకక పౌష్టికత కరువైంది. తక్కువ ధరకే చౌక ధరల దుకాణంలో కందిపప్పు అందక తెల్ల రేషన్ కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మరోవైపు బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధరలకు రెక్కలొచ్చాయి మార్కెట్ కళ్లెం లేని గుర్రంలా పరుగులు తీస్తున్న అదుపు చేసే వ్యవస్థ లేకపోవడంతో కలవరపడుతున్నారు ధరల పరుగుపై రాష్ట్ర ప్రభుత్వం చలనం లేకపోవడం చాలా దారుణం. గతంలో ప్రతినెల తెల రేషన్ కార్డులపై బియ్యం ఉచితంగాను .అరకిలో పంచదార 17 రూపాయలు. కిలో కందిపప్పు 70 రూపాయలు చొప్పున సబ్సిడీపై పంపిణీ చేసిన సంగతి తెలిసిందే కందిపప్పు విషయంలో కూటమి ప్రభుత్వ అధికారుల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రతినెలా కొంత శాతం కోత పెడుతూ వచ్చింది .ఫిబ్రవరి 2025 నుండి పూర్తిస్థాయిలో కార్డుదారులకు కందిపప్పు పంపిణీ నిలిపివేసింది. కందిపప్పు విడుదల చేయకపోవడంతో పేదలు నిరుపేదలు నెలలో ఒక్క పూట కూడా పప్పు అన్నం తినే పరిస్థితి లేదు. కిలో కందిపప్పు ధర బహిరంగ మార్కెట్లో రకాన్ని బట్టి 170 రూపాయలు నుండి 200 రూపాయల వరకు పలుకుతుంది గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు క్రిస్టమస్ సంక్రాంతి రంజాన్ పండుగలకు ప్రత్యేకమైన సరుకులు అందించేవారు ఈసారి నెల వారి ఇచ్చే సరుకులు కందిపప్పు కు కోటపెట్టడంతో తెల్ల రేషన్ కార్డ్ దారులు విలవిల్లడుతున్నారు . ఇలా చౌక ధరల దుకాణాలలో కందిపప్పు సరఫరాకు ఎగనామం పెట్టడంతో పేదలకు ఆర్థికంగా భారమైంది రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కందిపప్పుకు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందించాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు మరి ఈ దసరా పండగ నాటికైనా రేషన్ దుకాణాలలో కందిపప్పు అందిస్తారని ఆశిస్తున్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా మాజీ సీఎం జగన్‌పై అసంబద్ధ విమర్శలు

**– జగన్మోహన్ రెడ్డిని విమర్శించే హక్కు టిడిపి నాయకులకు లేదు – సూపర్ 6 హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభు త్వం విఫలం**

**– జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు,మండల వైకాపా కన్వీనర్ అచ్యుతరావులు – సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిదే**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** డైవర్షన్ పాల టిక్స్‌లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ నాయకులు అసంబద్ధ విమర్శలు చేస్తున్నారని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావులు మండి పడ్డారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ 6 పథకాలు పూర్తి స్థాయిలో కూటమి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరిం చడంలో విఫలం అవడంతో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మరియు మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే హక్కు తెలుగు దేశం పార్టీ నాయకులకు లేదని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు , మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావులు అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు అంబటి తవిటినాయుడులు అనడం హాస్యాస్పదముగా ఉందన్నా రు.యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్న దాతకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా సూపర్ సక్సెస్ అయ్యిందని చెప్పారు.అదే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ కు వచ్చినం త ప్రాధాన్యత చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ సభకు లభించక అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు.దీన్ని జీర్ణించు కోలేక జగన్ అడిగిన ప్రశ్నలకు సమా ధానం చెప్పలేక తెలుగుదేశం పార్టీ నాయకులు మాటల దాడికి దిగుతు న్నారని చెప్పారు.యూరియా కొరత కు కారణమైన ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు,వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడులు రైతుల కు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, మండల వైకాపా కన్వీనర్ అచ్యుతరావులు డిమాండ్ చేశారు.గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల కు ఎంత కావాలంటే అంత యూరి యాను పార్టీలకు అతీతంగా పంపిణీ చేసిన విషయం తెలుగుదేశం పార్టీ నాయకులకు గుర్తు లేనట్లు ఉందని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావులు పేర్కొన్నారు.రాష్ట్రంలో గతంలో ఎన్న డూ లేని విధంగా యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని తెలిపారు.రైతులకు యూరియా పంపిణీలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు అబద్ధపు ప్రకటన లతో కాలయాపన చేస్తున్నారని వారు విమర్శించారు.

## ఘనంగా దేశమ్మ తల్లి, బోగితల్లి వారాలు



**సీతానగరం సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలోని బుడ్డి పేట సీతానగరం. ఆర్.అంకంపేట, కాజీ పేట, అంటిపేట తదితర గ్రామాలలో ఆదివారం దేశమ్మ తల్లి బోగితల్లి వారాలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వారాల సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించి అమ్మ తల్లికి చీరలు చూపించి కోర్కెలు తీర్చమని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలయ అమావాస్య... మహిమాన్విత అమావాస్య

**– జ్యోతిష్య ప్రవీణ, సంఖ్యా శాస్త్ర విశారద వివిఎస్ఎల్ఎన్ శర్మ వెల్లడి**

**– మహాలయ అమావాస్య ఆదివారం రావడం విశేషం**

**– పితృదోష నివారణ మహా పుణ్యఫలం : వివిఎస్ఎన్ఎల్ శర్మ**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీన వచ్చే మహాలయ అమావాస్య...మహిమాన్విత అమావాస్య అని ప్రముఖ వేమకోటి వాస్తు జ్యోతిషా లయం జ్యోతిష్య ప్రవీణ మరియు వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద వేమ కోటి సుబ్బలక్ష్మి నరసింహాశర్మ (వివిఎస్ఎల్ఎన్ శర్మ) వెల్లడిం చారు. ఏడాదికి ఒకసారి వచ్చే భాద్రపద అమావాస్యను మహాలయ అమా వాస్య అని పిలుస్తారని పేర్కొన్నారు. ఈమేరకు మహాలయ అమావాస్య విశిష్టత గురించి పాఠకులకు, ప్రజల కు తెలియజేయాలన్న సదుద్దేశంతో "సూర్య ప్రతినిధి"తో జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మి నరసిం హాశర్మ ఆదివారం మాట్లాడారు.ఈ సందర్భంగా వేమకోటి వాస్తు జ్యోతి షాలయం జ్యోతిష్య ప్రవీణ,వాస్తు ఆచార్య వి ఎస్ ఎల్ ఎన్ శర్మ మాట్లా డుతూ ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో వచ్చే అమావాస్యకు చాలా ప్రాధాన్యం ఉంటుందని తెలి పారు.మన భారతదేశం వేదాలకు పుట్టినిల్లు అని "మాతృదేవోభవ" "పితృదేవోభవ"అనే వేదోక్తి ప్రకారం తల్లిదండ్రులు బ్రతికినంత కాలం వారికి సేవ చేయడం చేయాలన్నారు. అదే విధంగా మరణించిన తదుపరి పితృదేవతలుగా ఆరాధించటం ఆరా ధించడం మన సనాతన సాంప్రదా యమని జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ఎల్ఎన్ శర్మ తెలిపారు. సంవత్స రానికి ఒకసారి వచ్చే మహాలయ అమావాస్య రోజున తప్పనిసరిగా పిత్రు దేవతల్ని ఆరాధించాలన్నారు. మహాలయ అమావాస్య ఆదివారం రావడం విశేషమని ఈమేరకు ఆది వారం మహాలయ అమావాస్య రావ డం వల్ల అత్యంత పుణ్యదినమని చెప్పారు.కావున పిత్రు కార్యక్రమాలు దానాలు చేసి పిత్రు దోషాలనుండి విముక్తి పొందడంతో పాటు ఆశీస్సులు పొందాలని వివిఎస్ఎల్ఎన్ శర్మ పేరొన్నారు.

## సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్

**కూటమి ప్రభుత్వం ఒరగబెట్టిందేమిటో..?**

**కాంగ్రెస్ పార్టీ కురుపాం కోఆర్డినేటర్ చిన్నారావు నిలదీత**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 14 (మేజర్ న్యూస్) :** తెదేపా, జనసేన, భాజాపా కూటమి చంద్రబాబు నేతృత్వంలో 'సూపర్ సిక్స్... సూపర్ హిట్' అంటూ అనంతపురంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించడంపై కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు మాట్లా డుతూ... కూటమి అధికారంలోకి విచ్చేసి, 15 నెలలు కాలంలో రాష్ట్రానికి గాని, రాష్ట్ర ప్రజలకు గాని ఒరగబెట్టిందేమిటని నిలదీశారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల కాంబినేషన్లో రాష్ట్రానికి ఒనగూడే ప్రయోజనాలను, విభజన, విశాఖ ఉక్కు పరిరక్షణ వంటి హామీలను ప్రక్కకునేట్టి స్వప్రయోజ నాల కొరకు వెంపర్లలాడుతూ 'మోదీ' అనే గాలం వాని చేతిలో చిక్కి, రాష్ట్రానికి,రాష్ట్రప్రజలకు ఉద్ధరిస్తునట్టు ఊకదంపుడు ప్రదర్శనలతో 'రక్తి' కట్టిస్తున్నారని ఎత్తి పొడిచారు. సూపర్ సిక్స్ హామీలను నిబద్ధతతో అమలు చేయడంలో తడబడుతూ ఎన్నికల వేళ ఉపాధ్యాయ, ఉద్యోగులకు, రైతులకు వెదసి, నిరుద్యోగులైన, యువతకు మహిళలకు ఇచ్చిన హామీలను నెర వేర్చడంలో 'మేక పోతు గాంభీర్యం' ను తలపింపజేస్తూ... వేడుకలను నిర్వ హించుకోవడం వెనుక ఆంధ్రులను అంధులను, బధిరులను చేయడమేనని విరుచుకూ పడ్డారు.కాగా, ప్రక్క రాష్ట్రం తెలంగాణాలో రేవంత్ రెడ్డి సారథ్యంలో 'కాంగ్రెస్ ప్రభత్వం' ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు రైతులకు రెండు లక్షల వరకు ఋణ మాఫీ మొదలుకొని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు వంటి హామీలను 100 రోజులలో చిత్తశుద్ధితో అమలు చేసి, చేతల్లో చూపించు కొందని, ఏపి లో మాత్రం తేదేపా కూటమి ప్రభుత్వం చెవిటోడికి శంఖంలా ఉత్తుత్తి మాటలతో పొద్దుపుచ్చుతుందని చిన్నారావు తూర్పార బట్టారు.

# నూతన హోటల్ ప్రారంభోత్సవం చేసిన మాజీ ఎమ్మెల్యే అలజంగి



**బలిజిపేట సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల మెయిన్ రోడ్డు హైస్కూల్ ఎదురుగా తమ అభిమానులు వై శేఖర్ కుటుంబం నూతనంగా ఏర్పాటు చేసిన విజయవాడ టీ&టిఫిన్ సెంటర్ హోటల్ ఆదివారం ప్రారంభోత్సవం జరుపుకోనగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు అలజంగి జోగా రావు పాల్గొని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, హోటల్ నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభోత్సవం చేయడం జరిగినది. ఈ సందర్భంగా నూతన వ్యాపారం సమృద్ధిగా జరిగి కస్టమర్లకు రుచికరమైన అల్పాహారాలు అందించడంతో పాటు కస్టమర్ దేవుళ్ళ మన్ననలు చూరకోని మంచి లాభాలు ఆర్జించాలి అని ఆయన ఆకాంక్షిస్తూ హోటల్ నిర్వాహకులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయనతోపాటు బలిజిపేట మండల వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హోటల్ నిర్వాహకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికీ గిరిజన భవన కార్మికుడు మృతి



**మక్కువ, సెప్టెంబర్14 (మేజర్ న్యూస్) :** విధ్యుత్ విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం మక్కువ బీసి కాలనీలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని చప్పబుచ్చంపేట పంచాయతీ పరిధిలోగల ఎం.పాలికవలస గిరిజన గ్రామానికి చెందిన పాల గౌరు (39) గిరిజన యువకుడు తాపీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇదే క్రమంలో బీసీ కాలనీలోని మామిడి ఆనందరావు ఇల్లును కాంట్రాక్ట్ తీసుకోని పనులను చేయిస్తున్నాడు. ఈక్రమం లో ఆదివారం ఇంటి స్లాబ్ వేసే పనులు కూలీలతో పూర్తి చేశాడు. అనంతరం వేసిన స్లాబ్ పనులను పరిశీలించేందుకు మేడ మీదకు వెళ్ళి పిట్ట గోడ ఎక్కి పనులను పరిశీలించి మెట్ల పైనుంచి దిగుతున్న క్రమంలో యింటి ప్రక్కగా వెళ్ళివున్న విధ్యుత్ వైరను తగిలింది. ఈ ప్రమాదంలో విద్యుత్ ఘాతానికి గురై గిరిజన యువకుడు మేడపై నుండి క్రిందకు పడి పోయాడు. ఈ ప్రమాదంలో తలకు, నుదుటిపైన బల మైన గాయాలు తగలడంతో చనిపోయినట్లు మృతుని భార్య పాల పైడితల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ సాధిస్తున్నామని మక్కువ ఎస్సై ఎం.వెంకటరమణ తెలిపారు. శవ పంచానామా నిమిత్తం సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. మృతునికి పాప బాబు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆసరాగా ఉన్న ఇంటి పెద్ద చనిపోవడంతో భార్య పిల్లలు కన్నీరు మున్నీరై బోరున గెలిపిస్తున్నారు.

# స్త్రీ శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### – టిడిపి పార్టీ నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు



**సీతానగరం సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన చేపట్టిన శ్రీ శక్తి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు మహిళలు విడిగా పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి పార్టీ నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు కోరారు. ఈ మేరకైన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన మంగళవారం ఉదయం 9 గంటల 30 నిమిషా లకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన టువంటి స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళామనులచే భారీ ర్యాలీ నిర్వహిం చడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్ర మానికి అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలు పార్వతీపురం పాత బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్దకు నాయకులతో పాటు చేరుకోవాలని ప్రతి గ్రామం నుండి తప్పకుండా మహిళల పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం విజయ వంతం చేయాలని ఆయన సందర్భంగా కోరారు.

# ఈపిఎఫ్ పింఛను రూ.9 వేలు చెల్లించాలి




**నెల్లిమర్ల, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** ఈపిఎఫ్ పింఛను రూ.9 వేలు చెల్లించాలని ఈపిఎఫ్ పింఛనర్ల సంఘం జిల్లా కార్యదర్శి ఓఎస్ ఎన్ మూర్తి, కోశాధికారి అంబళ్ల గౌరినాయుడు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల కార్మిక సంఘం భవనంలో ఆదివారం ఆ సంఘం మొయిద పాపారావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈపిఎఫ్ పై డిఎలు వర్తింపజేయాలని రైల్వే టికెట్లపై రాయితీ ఇవ్వాలని కోరారు. మోది ప్రభుత్వం పింఛను నిధులను విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులు లాభాల కోసం వినియోగిస్తున్నారని చెప్పారు. ఈపిఎఫ్ నిధులు 2025 నాటికి 9 లక్షల కోట్లు కేంద్ర సంస్థల వద్ద ఉన్నాయని దీనిపై రూ.60 వేలు కోట్లు వడ్డీ వస్తోందని అన్నారు. ఈ వడ్డీ డబ్బులుతోనైనా ఒక్కొక్క రిటైర్డు కార్మికుడికి రూ.10 వేలు పింఛను ఇవ్వొచ్చని చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కిల్లంపల్లి రామారావు, కాళ్ల అప్పలసూరి, నామాల తిరుపతిరావు, కంది శ్రీరాముడు, యడ్ల పైడినాయుడు, రామ్మూర్తి పాల్గొన్నారు.

# నిర్బంధాలపై పోరాటాలు చేస్తాం

### – కార్మికుల హక్కులను కాపాడుకుంటాం – సి.హెచ్.నర్సింగరావు సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### – ముగిసిన జిల్లా మహాసభలు – నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా డి.రమణారావు, వై.మన్మధరావు




**పాలకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పోరాటాలపై తీవ్ర నిర్బంధాలను ప్రయోగిస్తుందని, దానిని పోరాటాలతోనే ఎండగడతామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పేర్కొన్నారు. పాలకొండ పట్టణంలో రెండు రోజులపాటు జరిగిన సిఐటియు మహాసభలు ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు మహాసభ చాలా దిగ్విజయంగా జయప్రదం జరిగిందని, ఈ నేపథ్యంలో గత మూడేళ్ల కాలంలో జరిగిన పోరాటాల లోపాలు తీవ్రంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ మార్గదర్శకాలుగా ఈ వేదిక నిలిచిందని తెలిపారు. కార్మికులపై, ఉద్యోగులపై ఆఖరికి అధికారులపై కూడా టిడిపి కూటమి ప్రభుత్వంలో రాజకీయ వేధింపులు పెరిగాయని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే కార్మికులపై ఉక్కు పాదం చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. నూతన ప్రభుత్వంలో ఎటువంటి మార్పులు లేదని వంద శాతం తీవ్రమైన దాడులు నిర్బంధాలు కార్మికులోకం నేటి ప్రభుత్వంలో ఎదుర్కొంటుందని అన్నారు. అనుమతుల పేరుతో పోలీసులను ఉపయోగించి అనేక ఆంక్షలు విధిస్తుందని, ఇదే ప్రభుత్వం గత ప్రతిపక్షంలో అనేక పోరాటాలు కూడా చేపట్టిందని గుర్తు చేశారు. కావున కార్మికుల పోరాటాలను అణచివేసే కుట్రలు, చట్ట సవరణలు మానుకోవాలని, నిర్బంధాలతో ఉద్యమాలను అణిచివేయాలనుకుంటే అందనంత ఎత్తున పొంగిపొర్లుతాయని వివరించారు. ఇదే స్ఫూర్తితో జాతీయ మహాసభలు విశాఖపట్నం కేంద్రంగా డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు జరగనున్నదని కార్మికులందరూ యావత్ మంది జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ కార్మిక రంగం సమరసియుల పోరాటాలతో పాటు నిర్మాణ కార్యచరణ దృష్టి సారించాలని ప్రతినిధులకు హితవు పలికారు. గత చరిత్ర మొత్తం వర్గ పోరాటాల చరిత్రేనని, పెట్టుబడిదారి సమాజంలో పోరాటమే సరైన మార్గమని, దానిని ఐక్యంగా నిలదక్కుకోవాలని అన్నారు. ఈ మహాసభల సందర్భంగా 47 మంది సభ్యులతో నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా డి రమణారావు, నూతన ప్రధాన కార్యదర్శిగా వై.మన్మధరావు, జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, జిల్లా కార్యదర్శులు బివి రమణ, ఎన్.వై.నాయుడు, ఎం ఉమామహేశ్వరి, వి.రామలక్ష్మి, జి.జ్యోతిలక్ష్మి, వై.శాంతికుమారి, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, ఆర్.రాము, వి.ఇందిరా, ఎం.శివాని, ఎన్.హిమప్రభతో పాటు మరో 33 మంది జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ప్రజా సంఘాల సౌహార్ద సందేశం :** ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కె.రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి ఈశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి అఖిల్, డివైఎఫ్ఐ నాయకులు పి.రాజశేఖర్ తదితరులు ప్రతినిధుల సభలో సౌహార్ద సందేశాన్ని అందించారు.

# ఇదేమి(తీరు) నీటి తీరువా

### – పంటలకు పెట్టుబడి సమయంలో నీటి తీరువా బకాయిలు కట్టాలని ఒత్తిడి

### – నీటి తీరువా బకాయిలు కట్టాలని రైతులకు డిమాండ్ నోటీసులు

### – బకాయిలు వసూళ్లుచేయాలని వి ఆర్ ఓలకు దిశ నిర్దేశం

### – రెవెన్యూ అధికారుల తీరుపై రైతులు తీవ్ర అసంతృప్తి



**గరుగుబిల్లి, సెప్టెంబరు 14, మేజర్ న్యూస్ :** అన్నదాతలు వరి పంటలు పండించేందుకు పెట్టు బడులు నిమి త్తం అప్పులు తెచ్చుకుని పంటలు పండించుకుంటున్న సమయంలో నీటి తీరువా బకాయిలు చెల్లించాల ని రెవెన్యూ అధికారుల నుంచి ఒత్తిడి మొదలైంది.ఆది నుంచి రైతుల నుంచి నీటి తీరువా బకాయి లను రైతులు పండిస్తున్న వరి పంట లు పూర్తయి పంట డబ్బులు చేతి కందిన అనంతరం జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నెల నుంచి గ్రామ రెవెన్యూ అధికారులు నీటి తీరువా బకాయిలను వసూలు చేస్తుండే వారు.అయితే ప్రస్తుతం రైతులు వరి పంటలకు పెట్టుబడులు నిమిత్తం అధిక శాతం మంది రైతులు బ్యాంకుల నుంచి లోన్ లను తీసుకుని పంటలు పండిస్తున్నారు.అయితే గతంలో ఎప్పుడూ లేని విధంగా నీటి తీరువా బకాయిలు కట్టాలని గ్రామ రెవెన్యూ అధికారులు రైతులకు డిమాండ్ నోటీసులను అందజేస్తున్నారు. ఈనేపథ్యంలో మండల తహ సిల్దార్ కార్యా లయం అధికారులు ఆయా గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నీటి తీరువా బకాయిలు వసూళ్లపై దిశ నిర్దేశం చేశారు. రెవెన్యూ గ్రామాల వారీగా నీటి తీరువా బకాయిలు వసూళ్లకు సంబంధించి గ్రామ రెవెన్యూ అధికారులకు దిశ నిర్దేశం చేశారు.నీటి తీరువా బకా యిలు వసూళ్లకు సంబంధించి ఉన్న తాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను గ్రామ రెవెన్యూ అధికారులు అధిగమించాల్సి ఉందని మండల తహసిల్దార్ పి బాల గ్రామ రెవెన్యూ అధికారులకు తెలియజేశారు.ఇదిలా ఉండగా ప్రస్తుతం వరి పంటలకు మదుపులు పెడుతున్న సమయంలో నీటి తీరువా బకాయి వసూళ్లు ఎంత వరకు సమంజసం అని రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై ప్రభుత్వం స్పందించి ప్రస్తుతం వరి పంటలు మదుపుల సమయంలో నీటి తీరువా బకాయిలు వసూళ్ళు చేయకుండా ఉండేలా తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# ఆటో డ్రైవర్లకు దసరా బోనంజా... జిల్లా వాసులకు ఏటా 4.5 కోట్లు

## – సుమారు 27,వేలమందికి లబ్ది – ఆనందం వ్యక్తం చేస్తున్న ఆటో యజమానులు.



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమంపై దృష్టి సారించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి చేపడుతుంది. ఈ క్రమంలో సూపర్ సిక్స్– సూపర్ హిట్, పేరిట ఇటీవల అనంతపురంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆటోవాలాకు దసరా బోనంజా ప్రకటించడం జరిగింది. ఏటా 15వేలు నగదును అర్హుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి శనివారం ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆటో ,క్యాబ్ యజమానులకు, డ్రైవర్ గా స్వయం ఉపాధి పొందుతున్న వారు అందరూ అర్హులుగా జీవోలో పేర్కొంది. ఇందుకు సంబంధించిన వాహన మిత్ర పథకాన్ని విజయదశమి నుండి అమలు చేయనట్లు తెలిపారు. దీంతో ఆటోవాలాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**27వేల మందికి లబ్ది :** వాహన మిత్ర పథకం కింద అర్హత కలిగిన ఆటోవాలాలు జిల్లాలో సుమారు 27,వేల మంది వరకు ఉన్నారు. వీరికి ఏటా 15వేలు చొప్పున 4.5 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరనుంది. స్త్రీ శక్తి పథకం అమలుతో తమ బాడుగలు తగ్గి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని చెబుతున్న ఆటో డ్రైవర్లకు ఈసాయం కొంత ఉపశమనం కానుంది. గత వైకాపా ప్రభుత్వం ఏడాదికి 10వేలు చొప్పున ఇవ్వగా కూటమి ప్రభుత్వం ఆ మొత్తాన్ని 15 వేలకు పెంచింది. అందుకు అనుగుణంగా విధి విధానాలు ప్రకటించడంతోపాటు ఈనెల 17 నుండి దరఖాస్తుల స్వీకరించి, 24న తుది జాబితా సిద్ధం చేసి, ఒకటవ తేదీన అర్హుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

**అందుకు విధివిధానాలు ఇలా... :** ఆటో క్యాబ్ యజమానే డ్రైవర్ గా ఉండాలి. ఇతర గూడ్స్ వాహనాలకు ఈ పథకం వర్తించదు. ఆధార్ తెల్ల రేషన్ కార్డు కలిగివున్న కుటుంబానికి ఒక్కరు మాత్రమే అర్హులు. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నా, ఆదాయ పన్ను చెల్లించేవారున్నా, నెలవారి విద్యుత్ వినియోగ 300 యూనిట్లు మించిన, పట్టణ ప్రాంతాల్లో వెయ్యి చదరపు అడుగులు విస్తీర్ణం మించి స్థిరాస్తి ఉన్నా పథకానికి అర్హులు కాబోరని ప్రభుత్వం స్పష్టం చేసింది.

### సిఐటీయు ప్రతినిధుల సభకు విచ్చేసిన ఆర్.నారాయణమూర్తి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రముఖ సినీ నిర్మాత, రచయిత, గాయకులు డా.ఆర్.నారాయణమూర్తి సిఐటియు ప్రతినిధుల సభకు విచ్చేసి కార్మిక ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. పాటలతో కార్మికులను ఉత్తేజపరిచారు.

# ఇనాం భూములకు హక్కులు కల్పించండి

## – అగ్రహారం రైతుల ఆవేదన



**చీపురుపల్లి సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని గులివిందాడ అగ్రహారం పరిధిలోగల 1190 ఎకరాల ఇనాం భూములకు సంబంధించి రైతులకు హక్కులు కల్పించి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం అగ్రహారం సచివాలయం వద్ద రాజకీయ పార్టీలకు అతీతంగా రైతులంతా సమావేశమయ్యారు. జీ అగ్రహారం పరిధిలో గల ఇనాం భూములకు సంబంధించి తమ సాగులో ఉన్న రైతులందరికీ హక్కులు కల్పిస్తూ పాసు పుస్తకాలు మంజూరు చేయాలంటూ రైతులు తీర్మానించుకు న్నారు. ఇనాం భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఏళ్ల తరబడి తాము సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలంటూ ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకున్న తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఈ సందర్భంగా రైతులు కోరారు.

# పనుల ప్రగతి పరుగులు

### భోగాపురం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ



**భోగాపురం, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలో అభివృద్ధి పనుల ప్రగతి పరుగులు ఊపందుకున్నాయి. ఏదైతే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామస్థాయి నుండి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ఐక్యతతో ముందుకెళ్తున్నామని జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ తెలిపారు. ఈనెల 16న మంగళవారం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టనున్నారు. ముంజేరు నుండి పిట్టపేట రహదారి, ఎన్ హెచ్ 16 చాకివలస బస్టాప్ వద్ద రహదారి నుంచి ముగడపేట వరకు, అమటాం రావివలస నూతన బి.టి రోడ్డు పునరుద్ధరణ పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమం చేపట్టనున్నారు. మండలంలో ఉండే నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ముగిసిన జన విజ్ఞాన కేంద్రం రాష్ట్ర మహాసభలు

## జెవివి రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా కె.ఎస్.లక్ష్మణరావు, టి.సురేష్




**విజయనగరం, మేజర్ న్యూస్ :** రెండు రోజుల పాటు స్థానిక గురజాడ అప్పారావు ప్రాంగణంలో జరిగిన జన విజ్ఞాన వేదిక 18వ రాష్ట్ర మహాసభలు ఘనంగా ముగిసాయి. రెండు రోజుల పాటు ఉత్సాహ వాతావరణంలో జరిగాయి. చివరి రోజు మహాసభల్లో పెట్టిన పది తీర్మానాలను ఆమోదించింది. అనంతరం మహాసభల్లో ప్రధాన ఘట్టమైన నూతన కమిటీని 75 మందితో ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కెఎస్ లక్ష్మణరావు, టి సురేష్, కోశాధికారిగా జి.మురళీధర్ ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యదర్శులుగా సభ్యులుగా డా.ఆదిశేషు, జి హెచ్ ఎస్పి వర్మ, స్వరూపరెడ్డి, వైఎఆర్కే ప్రసాద్, శివరాం,బి.రవికుమార్‌లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్, డా. కాలేషా, వైఎస్ నాగేశ్వరరావు,సి హెచ్ జయప్రకాష్,మాణిక్యం శెట్టి, రెడ్డప్ప లు ఎన్నికయ్యారు. సబ్ కమిటి కన్వీనర్లుగా జి.నిర్మల, సమత, జి.గిరిధర్.. విద్య, కె ఎం ఎం..చెకుముకి, ఎం.వి.చలపతి..శాస్త్ర విజ్ఞానం జి.మహేష్..యువత డి.బుజ్జిబాబు..పబ్లికేషన్ ఎన్నికయ్యారు. మిగిలిన సభ్యులతో మొత్తం 75 మందితో నూతన రాష్ట్ర కమిటి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం నూతన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అన్నారు. జెవివి అవసరం నేడు ఎంతో దేశానికి ప్రజలకు ఉందన్నారు. అత్యవసర అంశం లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మానవు ఉందన్నారు. పాత కమిటి చేసిన కృషిని కొనసాగిస్తూ ముందుకు తీసుకొనివెళ్తామన్నారు.రానున్న కాలాన్ని చాలెంజ్‌గా తీసుకొని జెవివినీ మరింత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మహాసభకు ఘనంగా ఏర్పాటు చేసిన విజయనగరం జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. మహాసభ మన ముందు చాలా కర్తవ్యాలను రూపొందించారు.దానిని అమలు చేసేందుకు రానున్న కాలంలో కృషి చేస్తామని తెలిపారు.

### ముత్తాయ వలస గ్రామంలో గ్రామ దేవత వారాలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 14: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం, ముత్తావలస గ్రామంలో ఆదివారం గ్రామ దేవతల వారాల పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సర్పంచ్ పిల్లా వసుంధర భాస్కర్ రావు ఆద్వర్యం లో గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.ఈ మేరకు సర్పంచ్ వసుంధర మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఈ సంవత్సరం వర్షాలు పడి పంటలు బాగా పండి ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని ఆ దేశమ్మ అమ్మ వారిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలియచేశారు.

# బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం...

**- పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు.**

**- జిల్లా ప్రసూతి స్త్రీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో...**




**నరసన్నపేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ప్రసూతి స్త్రీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, బీసీ సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న కౌమారదశ బాలికలకు రక్తహీనతను గుర్తించే పరీక్షలు, గైనిక్ సంబంధించినటువంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించే కార్యక్రమాన్ని పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా వైద్యులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఆదివారము ఉన్న ఒక్కొక్క వసతి గృహంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. నరసన్నపేట బీసీ వసతి గృహం నందు ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 650 మంది కౌమార బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య చికిత్స, ఆరోగ్య సలహాలు అందించారు. సాధారణ గైనకాలజీ సమస్యలు, మానసిక ఆరోగ్యం, క్రీడలు వ్యాయామము మరియు యోగ విషయాలపట్ల వైద్యులు విద్యార్థులకు వివరించారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ వి రామారావు, డాక్టర్ ఆర్ సంధ్యారాణి, డాక్టర్ సిహెచ్ కృషి, డాక్టర్ ఎన్ సాయి శ్వేత, డాక్టర్ వి. నందిని, డాక్టర్ జి. మన్యశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిని, సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ కృష్ణ చైతన్య



**సారవకోట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో పలు అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు బొంతు గ్రామం బొంగు భారతమ్మ గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న కారణంగామహా సింగి గ్రామం ఈర గట్ల పాల్గొన్న రావు కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడు తున్నందున చిన్న కిట్టాలపాడు గ్రామం మాజీ వలంటీర్ పారసెల్లి ఆనందరావు ఇటీవలకారు ప్రమాదంలో గురైనందున వీళ్ళ కుటుంబ సభ్యులను ఆదివారం యువ నాయకులు పోలాకి మండలం జడ్పిటిసి సభ్యులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పరామర్శించారు ఈయనతో పాటు పోలాకి ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి యాల శ్యామసుందర్రావు సర్పంచులు ఈ సై షణ్ముఖరావు జన్ని అనిరుద్రుడు వి రంజిత్ మాజీ సర్పంచులు డాక్టర్ కాళ్ల సింహాచలం బూర్లె మోహనరావు నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు ధర్మాన జగన్మోహన్రావు వైయస్సార్సీపి పార్టీ మండల ఉపాధ్యక్షులు బొంగు కొండయ్య చోడసముద్రం గ్రామ కార్యకర్త నక్క హటకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించండి..

**- ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన ఏపీటీఎఫ్ బృందం.**



**పోలాకి, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించాలని విజ్ఞప్తి చేస్తూ మబగాం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి ఏపీటీఎఫ్ 257 ప్రతినిధుల బృందం ఆదివారం విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బకాయిలు,పిఆర్సి కమిషన్ నియమించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ మెమో 57 అమలు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు తక్షణమే ఓపిఎస్ అమలుకు శాసనసభలో ప్రస్తావించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఏపీటీఎఫ్ 257 ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి కార్యక్రమం చేపట్టి ,ఈ మెమొరాండం స్థానిక ఎమ్మెల్యే కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి , మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

**పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు**



**పలాస, సెప్టెంబరు 14, మేజర్‌న్యూస్:** విద్యార్థులు విద్యార్థి దశ నుండే హిందీ భాష ప్రాముఖ్యతను తెలుసుకోవాలని పలాస కాశీబుగ్గ మునిసిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు కోరారు.జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ఆదివారం కాశీబుగ్గ లో గల ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో హిందీ భాష ప్రచార వేడుకలు ప్రభుత్వ కార్యక్రమం గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు ప్రసంగిస్తూ హిందీ భాష ప్రాముఖ్యతను హిందీ భాషా అవసరాన్ని విద్యార్థి దశ నుంచే నేర్చుకోవాలని అన్నారు.దేశ సమైక్యతకు సమగ్రతకు ఆనాటి పెద్దలు మహాత్మా గాంధీ స్వతంత్ర పోరాటానికి హిందీ అవసరమని భాష అందరూ నేర్చుకోవడానికి ముందుగా ప్రచారం చేశారని దాంట్లో భాగంగానే నేడు భారత ప్రభుత్వం హిందీ భాషను అందరికీ తెలియజేసేలా ఉత్సవ దినోత్సవం గా జరుపుతున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక హిందీ టీచర్స్,ఎంఈఓ,డిస్ట్రిక్ట్ హిందీ ఫోరం అధ్యక్షులు సంతోష్ , డిఇసిఒ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ అయిన

# గైనకాలజిస్ట్ పోస్ట్ ఇబ్బంది పడుతున్న గర్భిణీ స్త్రీలు

**సారవకోట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం బుడితి సి హెచ్ సి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ గా డాక్టర్ శోభారాణి విధులు నిర్వహించే వాళ్ళు ఈమెకు పదోన్నతి రాగా పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళ్లడం అయింది గత కొద్ది రోజులు క్రితం గైనకాలజిస్ట్ పోస్టు ఖాళీ అయినది ఈ విషయం ప్రజలకు తెలియని కారణంగా గర్భిణీలు వైద్యం కోసం వెళ్లి ఇబ్బందులు పడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వైద్య చికిత్సలు చేయించుకుంటున్నారు ఈ ఆసుపత్రి లో గతంలో గైనకాలజిస్ట్ గా డాక్టర్ సుజని కుమారి కొన్ని సంవత్సరాలు విధులు నిర్వ హించిగర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు చేయడం పట్ల మంచి పేరు సంపాదించుకున్నారు ఈ నమ్మకంతోనే చదువు రా ఇతర ప్రాంతాల నుండి ఈ వైద్యం కోసం గర్భిణీ స్త్రీలు వస్తున్నారు ఈమె బదిలీ అనంతరం శోభారాణి కొద్ది రోజులు మాత్రమే ఈ సేవలు అందించారు ప్రస్తుతం ఈ పోస్టు భర్తీ చేయాలని ఈ ఆసుపత్రికి పోరం మాదిరిగా పేరు సంపాదించుకునే వైద్యులు నియమించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కి ఉన్నతాధికారులకు ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు పనులు పున: ప్రారంభం



**సారవకోట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** వడ్డిన వలస గ్రామం నుండి వయా తొగిరి కిన్నెర వాడ చీడిపూడి బుడితి గ్రామం వరకు బీటీ రోడ్డు పనులు పునః ప్రారంభమయ్యాయి గత వైయస్సార్సీపి ప్రభుత్వం కాలం లో ఈ రోడ్డుకు కల్వర్టులు పనులు వరకు మాత్రమే గుత్తేదారు చేపట్టి బిల్లులు చెల్లింపులు కాకపోవడంతో పనులు నిలిపివేశారు ఈ పనులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం హయాంలో అప్పటి గుత్తేదారు కి అప్పుజెప్పి పనులు చేయిస్తున్నారు ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఈ రోడ్డు పూర్తిగా గోతులుమయం అయ్యి రాకపోకలకు ఇబ్బందులు పడేవాళ్లు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చొరవతోపనులు చేయించడం వలన ప్రజలు ఎమ్మెల్యే పట్ల అభినందిస్తున్నారు ఆర్ అండ్ బి ఏ ఈ సరోజ పర్యవేక్షణలో ఈ పనులు చేయడం జరుగుతున్నాయి

# గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతి వేడుకలు

**ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం**



**నందిగాం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** శాఖా గ్రంథాలయము నందిగాంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు గ్రంథాలయ ఉద్యమకారుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలిత గాడి చర్ల చిత్రపటానికి గ్రంథాలయాధికారి సత్తారు ఉదయ్ కిరణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాడిచర్ల హరిసర్వోత్తమరావు 1883 సెప్టెంబర్ 14వ తేదీన జన్మించారని స్వాతంత్ర సమరయోధునిగా ఉంటూ గ్రంథాలయఉద్యమానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఇతను గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె .గోవిందరావు, బి. బాబూరావు, సింహాచలం, వివేక్, లోకానాథం, ధనుష్ మరియు తదితరులు పాల్గొనారు.

## ఎంపీపీ జయలక్ష్మి అవకాశవాది



**మునగపాక, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ఎంపీపీ మళ్ల జయలక్ష్మి వైసిపి పార్టీ అవిశ్వాసం పెడతారని భయంతో జనసేన పార్టీ నుండి వైసీపీ పార్టీలోకి చేరిందని స్థానిక జనతా గ్యారేజ్లో జరిగిన పత్రిక సమావేశంలో నాగులపల్లి పిఎసిఎస్ చైర్పర్సన్ ఎల్లపు వెంకట భాస్కరరావు పత్రికా సమావేశంలో ధ్వజమెత్తారు. ఎంపీపీ తన స్వంత స్వలాభం కోసమే జనసేన పార్టీలో చేరిందని తెలిపారు. గతంలో జయలక్ష్మి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అభివృద్ధి చూసి అధికారం వచ్చిన తర్వాత జనసేన పార్టీలో చేరిందని పేర్కొన్నారు. ఆమె అసత్య ప్రకటనలు మానుకోవాలని తెలిపారు. అనంతరం మండల జనసేన పార్టీ నాయకులు ఎ.వి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ్ కుమార్ నియోజకవర్గం లో అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నారని జయలక్ష్మి వైసీపీలో ఎంపీపీగా ఉండి మండలంలో ఏమి అభివృద్ధి పనులు సాధించిందని దమ్ముంటే బహిరంగ చర్చికి రావాలని అన్నారు. ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు.

## సర్వేలకే పరిమితమైన వాలీబాల్ కోర్టు నిర్మాణం



**రావికమతం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో వాలీబాల్, కబాడీ కోర్టు ల నిర్మాణం సర్వేలకే పరిమితం అయింది. యువతలో క్రీడ నైపుణ్యం పెంచేందుకు అన్ని గ్రామాలలో సామాజిక కోర్టులు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆగస్టు 30న తాసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ సీతారామస్వామి సర్వే నిర్వహించి మండల కేంద్రంలో 103-2,103-9 ప్రభుత్వ స్థలం కోర్టులు నిర్మాణానికి అనువుగా ఉంటుందని గుర్తించారు. ఉపాధి హామీ పథకం నిధులతో వీటిని నిర్మిస్తామని ఆనాడు ప్రకటించారు. ఆనాటి నుంచి నేటి వరకు కోర్టులు నిర్మాణం సంబంధించి పనులు ప్రారంభం కాలేదు. దీంతో మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతిపక్షంతో కుమ్మక్కై రోడ్డు వేస్తున్న అధికార పక్ష నాయకులు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో దుప్పుతురు గ్రామపంచాయతీలో ఇదివరకే ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును మరల అభివృద్ధి పేరుతో అక్రమంగా ఏర్పాటు చేయబోయే లేవాటుకు దారికి అనుకూలంగా గ్రామ సర్పంచ్ మరియు రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అక్రమంగా సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారని మాజీ సర్పంచ్ కుమారుడు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు అడ్డుకున్నారు ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మించే లా అయితే గ్రామ ప్రజలందరితో సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో యూరియా



**దేవరాపల్లి, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతు సేవా కేంద్రాల వద్ద యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారిణి ఎల్. వై కాంతమ్మ అన్నారు. అన్ని గ్రామాలకు చెందిన రైతు సేవా కేంద్రానికి రైతులకు సరిపడా యూరియా రావడం జరిగిందన్నారు. ఇప్పటికే ప్రతి రైతు సేవా కేంద్రానికి రెండు లేదా మూడు సార్లు యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. శనివారం మండలంలో ఉన్న మారేపల్లి, గరిసింగి, పెదనందిపల్లి, నాగయ్యపేట, కొత్త పెంట, రైతు సేవా కేంద్రాలకు ఒక్కొక్క సేవా కేంద్రానికి 12 టన్నులు చొప్పున యూరియా రావడం జరిగిందన్నారు. అలాగే కలిగొట్ల పిఎసిఎస్ కు 12 టన్నుల యూరియా రావడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏ కొత్తపల్లి, ముసిడిపల్లి, వాకపల్లి,దేవరాపల్లి రైతు సేవా కేంద్రాలకు ఆదివారం ఒక్కొక్క రైతు సేవా కేంద్రానికి 12 టన్నుల చొప్పున యూరియా వచ్చిందన్నారు. పంట వేసిన ప్రతి రైతు మీ రైతు సేవా కేంద్రానికి వెళ్లి న్యూ ఇయర్ తీసుకోవచ్చునన్నారు. ఒకవేళ యూరియా అందక మిగిలిపోయినటువంటి రైతులు ఉంటే వెంటనే మీ స్థానిక సేవా కేంద్రంలో ఉన్న వ్యవసాయ సహాయకులు తప్పనిసరిగా సంప్రదించాలని ఏఓ కోరారు.

## బొంకుల దిబ్బ వద్ద దేవీ నవరాత్రుల కోసం రాట ఊడుపు



**పరవాడ, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** గ్రామంలో బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా దుర్గాదేవి రాట ఊడుపు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి మరియు మాడుగుల, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు , పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ

ఈ ఏడాది కూడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ నెల 22 వ తేది నుండి వచ్చే నెల 2 తేది వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు,అలంకరణలు, కుంకుమ పూజలు, అభిషేకాలు హెూమాలతో పాటుగా అమ్మవారికి పల్లకి సారీ, అఖండ దీపారాధన, అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు ఉత్సవాలలో పాల్గొని దుర్గాదేవి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మహిళ కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమ, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, పరవాడ వార్డు మెంబెర్ లు పైల హరీష్, పైల అప్పలనాయుడు సత్యవేణి, గండి ఈశ్వరరావు, గెడ్డం రామారావు, సిరిపురపు రాజేష్, వర్రీ పైడం నాయుడు, మాజీ ఆర్ ఈ సి ఎస్ చైర్మన్ చల్లా కనకరావు, టి.డి.పి జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, పైల రాధ కృష్ణ, బండారు రాజు,పైల అప్పారావు(టి.వి), బొద్దపు అయ్యబాబు, వై.సి.పి నాయకులు పైల పోతు నాయుడు, పైల పైడం నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## సారధ్యం సభకు తరలి వెళ్లిన బిజెపి కార్యకర్తలు



**రావికమతం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** సారధ్యం ముగింపు సభకు మండలంలో బిజెపి కార్యకర్తలు తరలి వెళ్లారు. విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా ముఖ్యఅతిథిగా నిర్వహిస్తున్న సారధ్యం సభకు రెండు బస్సులలో బిజెపి కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు, మేడివాడ ప్రాథమిక సహకార సంఘ నామినేటెడ్ చైర్మన్ అయినా గూటాల చిన్న, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, గల్లా రాజేశ్వరరావు ఈ కార్యక్రమానికి సారధ్యం వహించారు. ప్రధానమంత్రి మోడీ పరిపాలన పట్ల ఆకర్షితులైన పలువురు బిజెపి సభ్యత్వం తీసుకున్నందుకు ముందుకు వస్తున్నారని. విశాఖపట్నంలో నడ్డా సభకు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చారని చిన్న తెలిపారు.

## కరక శివారులో పది మంది పేకాటరాయుళ్లపై కేసు నమోదు



**బుచ్చయ్యపేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో గల కరక శివారు ప్రాంతంలో బుచ్చయ్య పేట ఎస్.ఐ ఏ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం రాత్రి పేకాట శిబిరం పై దాడి చేసి పదిమందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.30,170 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసినట్టు ఎస్.ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వడ్డాది ఆదివారం వారపు సంతకు భారీగా నాటు కోళ్లు



**బుచ్చయ్యపేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డాది ఆదివారం వారపు సంతకు పెద్ద సంఖ్యలో నాటు కోళ్లు అమ్మకానికి వచ్చాయి. ప్రతి ఆదివారం వడ్డాదిలో వారపు సంత నిర్వహిస్తారు. దసరా సమీపిస్తున్న వేళ రైతులు భారీగా కోళ్లను అమ్మకానికి తెచ్చారు. మాడుగుల, చోడవరం ప్రాంతాల నుండి కోళ్లు కొనుగోలుకు పలువురు తరలివచ్చారు. ప్రస్తుతం కోళ్ల రేట్లు అందుబాటులోనే ఉన్నాయని పలువురు తెలిపారు. ఒక్కో కోడి ధర రూ.600 నుండి రూ.2వేలు వరకు విక్రయిస్తున్నారు. వచ్చే వారం నాటికి ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.

# లక్ష్యాలను చేధిస్తున్న ఎర్రన్న విద్యా సంకల్పం..

**- ఉత్తమ ప్రమాణాలతో.. ఉన్నత లక్ష్యాల దిశగా విద్యార్థులు**
**- విద్యార్థుల ముఖాముఖిలో పాల్గొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**
**- పేద విద్యార్థులకు కలలకు చేయూతనందిస్తున్న కేంద్రమంత్రి**




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఉన్నత లక్ష్యంతో ప్రారంభించిన ఎర్రన్న విద్యా సంకల్పం సత్ఫలితాలు ఇస్తుండటం ఆనందంగా ఉందని కేంద్ర పౌరవిమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. తాజాగా విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో సైతం 130 మంది ఎర్రన్న విద్యా సంకల్పం విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియం సమీపంలోని ప్రజాసదన్ లో ఎర్రన్న విద్యా సంకల్పం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్యే గొండు శంకర్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు దాసు నాయుడు తో కలసి పాల్గొన్నారు. తొలుత ఎర్రన్నాయుడు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న స్టడీ మెటీరియల్ ను పరిశీలించారు. మెటీరియల్ లోని కంటెంట్ పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన తన ఆధ్వర్యంలో నడుస్తున్న భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమాన్ని 2023 లో ప్రారంభించామని తెలిపారు. ఎర్రన్నాయుడు తన జీవితంలో సంపాదించిన ఆస్తి ఏదైనా ఉంది అంటే అది ప్రజల్లో సంపాదించిన స్థానమే అని రామ్మోహన్ నాయుడు అన్నారు. అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాకు నాన్న జీవితమే గైడ్ గా ఉపయోగపడినట్టు గుర్తు చేశారు. ప్రజారంజక కార్యక్రమాల ద్వారా వరుసగా గెలుస్తూ వస్తున్నా.. జిల్లాకు ఇంకా ఏదో చెయ్యాలి వెలితి ఉండేది అని.. ఎర్రన్న విద్యా సంకల్పం ద్వారా ఆ సంతృప్తి లభించింది అని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తో కలసి ఎర్రన్న విద్యా సంకల్పం కాన్సెప్ట్ ను రూపొందించామని, అది ఎప్పకప్పుడు విస్తృతం అవుతూ ఉందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, తదితర సమస్యలతో పోటీ పరీక్షలకు, ఉద్యోగాలకు నిరుద్యోగులు దూరం అవుతున్నారన్న అంశం ఎర్రన్న విద్యా సంకల్పం ఏర్పాటుకు మూల కారణం అని తెలిపారు. నామ మాత్రంగా, ఆర్భాటం కోసం ఎర్రన్న విద్యా సంకల్పం చెయ్యలేదని, దూరదృష్టి తో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం ప్రస్తుతం సత్ఫలితాలు ఇస్తోందని అన్నారు. జిల్లాలో యువతకు డీఎస్సీ, గ్రూప్స్, కానిస్టేబుల్ పరీక్షల విషయంలో అవసరమైన కోచింగ్, మాక్ టెస్టులు, మెటీరియల్ లను అందజేయడం జరిగిందని తెలిపారు. అవసరమైన వారికి, ఉపయోగపడేవారికే లబ్ధి చేకూరాలని అంశంతో ఏపీపీఎస్సీ తరహా లో ఎంట్రన్స్ పరీక్షను నిర్వహించి క్వాంటిటీ కాదు.. క్వాలిటీ స్టూడెంట్స్ కు ఎర్రన్న విద్యా సంకల్పం ద్వారా అవసరమైన నాలెడ్జ్ ను చేరువ చేశామని అన్నారు. ఎంట్రన్స్ పరీక్షకు కూడా ఎనిమిది వేలమందికి పైగా రిజిస్టర్ అయ్యారు అని, నాలుగు వేల ఐదు వందల మందికి పైగా పరీక్షను రాయడం జరిగిందని వివరించారు. అందులో ఏడు వందల మందికి ఎర్రన్న విద్యా సంకల్పం టీం ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే కోచింగ్, ఉన్నతమైన మెటీరియల్, నిష్ణాతులు రూపొందించిన ప్రశ్నావళి తో మాక్ టెస్ట్ లను అందిస్తూ ఉన్నామని స్పష్టం చేశారు. కోచింగ్ తీసుకున్న విద్యార్థుల్లో ఉద్యోగం సాధిస్తామన్న నమ్మకాన్ని చూశామని తెలిపారు. తన తండ్రికి చదువు అంటే ఎంతో ఇష్టమని.. అలా ఆయనకు ఇష్టమైన విద్య ద్వారా నలుగురికి ఎర్రన్న విద్యా సంకల్పం చేరువ కావడం ఎంతో సంతృప్తి ఇస్తోందని అన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. వారు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు అందించారు. తన విజన్ ను వివరించారు. అధ్యాపక బృందానికి ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి.. అనంతరం ఆర్.ఆర్.బి తర్ఫీదు తీసుకుంటున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కేజీబీవీ పాఠశాలకు అదనపు భవనాలు మంజూరు



**సారవకోట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం సారవకోట గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల వసతిగృహం కేజీబీవీ పాఠశాలకు అదనపు భవనాలు కోసంఆర్విఎం ఎస్ఎస్ నిధుల నుండి ఒక కోటి 30 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయగా భవనాలు నిర్మాణ పనులు గుత్తేదారు చింతాడ వెంకటరమణ శరవేగంగా పనులు చేయిస్తున్నారు ఈ భవన నిర్మాణం సార వకోటలో షెడ్యూల్డ్ కులం వసతి గృహం భవనం పూర్వం ఉండేది ఈ భవనం పూర్తిగా శిథిలమైంది ఈ భవనాన్ని యంత్రాలతో తొలగించి చదును చేసి ఇక్కడేపనులు ప్రారంభించారు ఈ కేజీ బీవీ పాఠశాల ప్రస్తుతం ఇంటర్మీడియట్ వరకు ఉండగా డిగ్రీ చదువుకునే వరకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.

## మూనింగు వారి చెరువులో స్వచ్ఛంద శ్రమదానం



**హిరమండలం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** హిరమండలం మేజర్ పంచాయతీ టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్. పోతురాజు శ్రీధర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హలో గుడ్ మార్నింగ్ కార్యక్రమం తో గ్రామంలో అన్ని వీధులు సందర్శిస్తూ సమస్యలు తెలుసుకుంటూ అవకాశం ఉన్న మేరకు సొంత నిధులతో కొన్ని కార్యక్రమాలు చేపడుతూ గ్రామ అభివృద్ధి కొరకు ముందడుగు వేస్తున్నామని పోతురాజు శ్రీధర్ తెలిపారు ఈవారం హలో గుడ్ మార్నింగ్ కార్యక్రమం మోనింగి వారి చెరువు వర్షాలు కారణంగా పిచ్చి మొక్కలు అధికంగా పెరిగిపోవడంతో ఆయనతోపాటు స్వచ్ఛంద సేవకులు అందరూ కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించారని ఆయన చెప్పారు గతవారం మైత్రి కాలనీ సందర్శించి అక్కడి మంచినీటి కొలై పైప్ లైన్ అభివృద్ధి కొరకు 30 వేల రూపాయలు సహాయం అందించినట్లు ఆయన తెలిపారు.

## జాతీయ మహిళా సాధికారిత సమావేశంలో ఎమ్మెల్యే శిరీష



**పలాస, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** జాతీయ మహిళా సాధికారిక సమావేశంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరయ్యారు.తిరుపతి పట్టణంలోని ఆదివారం రాహుల్ కన్వెన్షన్ లోక్‌సభ, శాసనసభల మహిళా ప్రజాప్రతినిధుల మొదటి జాతీయ మహిళా సాధికారత సమావేశం లో పలాస నియోజకవర్గ శాసన సభ్యులు గౌతు శిరీష హాజరైయ్యారు.రెండు రోజుల సమావేశాన్ని లోక్‌సభ సెక్రటేరియట్ ఆధ్వర్యంలో జరుగగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా,ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఈ సమావేశాన్ని ప్రారంభించారు."వికసిత్ భారత్‌కు మహిళల నాయకత్వం" అనే నినాదంతో ఈ సదస్సు నిర్వహించారు. సమావేశంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ,రాష్ట్ర శాసనసభల మహిళా ప్రజాప్రతినిధులు,పార్లమెంటరీ కమిటీల సభ్యులు,సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళల సాధికారత,లింగ సమానత్వం,మహిళా ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సవాళ్లు,వారి పాత్రపై చర్చలు జరుగాయి.ఈ సమావేశం మహిళల సాధికారతపై పార్లమెంటరీ,శాసనసభా కమిటీల మధ్య సహకారాన్ని పెంపొందించడం,విధాన సిఫార్సులు చేయడం లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహించారు.

## మృతుని కుటుంబానికి మాజీ మంత్రి అప్పలరాజు పరామర్శ



**పలాస, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** పలాస మండలం అల్లుకోల గ్రామానికి చెందిన దువ్వాడ.కాంతారావు తండ్రి దువ్వాడ జానకీ రామయ్య ఇటీవల మరణించారానే విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి.అప్పలరాజు ఆదివారం అల్లుకోల గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలాస మండలం ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, వైఎస్సార్సీపీ పలాస మండల పార్టీ అధ్యక్షుడు దువ్వాడ.రవి,మందస ఎంపీపీ డొక్కరి.దానయ్య, వైఎస్సార్సీపీ పలాస-కాశీబుగ్గ పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ, పలాస పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ. మాధవరావు, తర్లాకోట సర్పంచ్ కొర్ల.సంతోష్ కుమార్, మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి.సంతోష్ కుమార్, వైఎస్సార్సీపీ పలాస మండల పార్టీ కార్యదర్శి ఖగేశ్వరదొర, అల్లుకోల బూత్ కన్వీనర్ దువ్వాడ తేజేశ్వరరావు, గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి క్షేత్ర సహాయకుల సంక్షేమానికి కృషి



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన క్షేత్ర సహాయకుల మండల కమిటీ నాయకులు అన్నారు.ఆదివారం మెలియాపుట్టి మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి మండల కమిటీని ఎన్నుకున్నారు. క్షేత్ర సహాయకుల నూతన కమిటీ అధ్యక్షులు గా సనపల తిరుపతిరావు, ఉపాధ్యక్షుడిగా రాజుమజ్జి,కార్యదర్శిగా సిరిపురం జగదీశ్వరరావు, కోశాధికారిగా బొల్ల సింహాచలం, ఉపకోశాధికారిగా వనజాక్షి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో ఐదుగురిని ఈసి మెంబర్లుగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు లొడగల శ్రీనివాసరావు, ఈసి మెంబర్లు,ధనుంజయ, మోహన్ రావు, వరలక్ష్మి, చిన్నబాబు, చినబాబు లతో పాటుగా పలువురు క్షేత్రసహాయకులు శ్రీరామ్ చాణుక్య , జగదీష్ ,తదితరులు ఉన్నారు.

# రాజకీయం అంటే రంగులు మార్చడం కాదు...!



**మునగపాక, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** సొంత పార్టీ లో గుర్తుంచలేక కుటమిలో చేరిన ఎంపీపీ అవకాశవాదులకు కుటమి ప్రభుత్వం ఎప్పటికి వెతిరేకము.అని స్టానిక ఎమ్మెల్యే ఖండించడం తో మళ్ళి జయమ్మ అన్ని విధాల చట్ట విరుద్ధ పనులకు సహకారించే వైయస్సార్ పార్టీలో మునగపాక ఎంపీపీ మళ్ల జయమ్మ వైఎస్సార్సీపీలో చేరడం మళ్ళీ చేరడం జరిగింది.,పార్టి లో చేరిన దగ్గర నుండి భూమి లావాదేవీలపై దృష్టిపెత్తడం తో కుటమి ప్రభుత్వానికి ప్రజలలో వెతిరేకత రావడాన్ని తో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గట్టిగా వారించడం తో వైయస్సార్ లో చేరి కూటమి ప్రభుత్వాన్ని కానీ ఎమ్మెల్యే ని కానీ విమర్శిస్తే ఒప్పుకునేలేదు అని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరుశురాం ఖండించడం జరిగింది.ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ బొడ్డెడ అప్పల నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, ఎల్లపు సంతోష్, మొల్లేటి ఆనంద్, కొయిలాడ గంగాధర్, పల్లె నర్సింగరావు ,గ్రామ శాఖ అధ్యక్షుడు సూరి శెట్టి అప్పలనాయుడు, జన సేన నాయకులు వెంకటి, కిషోర్, నాగ రాజు, ఆడారి సంతోష్ తాడితారాలు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు

## విశాఖపట్నంలో ఫార్మ పరిశ్రమలకు కావలసిన సదుపాయాలు కల్పించండి

### కేంద్రమంత్రి కోరిన ఫార్మా మ్యానుఫ్యాక్టర్ అసోసియేషన్



**పరవాడ, సెప్టెంబరు 14, మేజర్‌న్యూస్:** పరవాడ ఫార్మా పరిశ్రమలకు కావలసిన సదుపాయాలు, ఉత్పత్తుల ఎగుమతులకు తాము పడుతున్న ఇబ్బందులపై శాశ్వత పరిష్కారం కోసం విశాఖలో చేయాల్సిన ఏర్పాట్లపై విశాఖ ఫార్మా మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్ర ఎరువులు, మరియు రసాయనాల మంత్రికి వినతి పత్రం ఆదివారం విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ ప్రతినిధి జే. సుబ్బారావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆసియాలోనే పరవాడలో అతిపెద్ద ఫార్మసిటీగా ఏర్పడిందని ప్రస్తుతం 80 పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించాయని మరిన్ని పరిశ్రమలు ఉత్పత్తి చేయడానికి సిద్ధమవుతున్నాయని తెలిపా మన్నారు. పరవాడ ఫార్మసిటితోపాటు ఆంధ్రప్రదేశ్ లో ప్రధానంగా విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో ఉన్న ఫార్మా పరిశ్రమలలో ఉత్పత్తి అవుతున్న ఉత్పత్తులను తరలించడానికి భారీగా ఖర్చు అవుతుందని దీనిని తగ్గించుకునేందుకు విశాఖపట్నం నుండి ఎయిర్ పార్సెల్, జల రవాణా వంటివి ఏర్పాటు చేయాలని కోరామని అన్నారు .అలాగే ఫార్మా పరిశ్రమల లైసెన్సుల కోసం సుధీర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తోందని వీటన్నింటిని కూడా విశాఖపట్నంలోనే ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమ అభిప్రాయాన్ని తెలిపామని అన్నారు. ఫార్మా పరిశ్రమల కారణంగా ఆంధ్రప్రదేశ్లో అనేకమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కలుగుతోందని వీటిని అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఫార్మా పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా చే యూత అందించాలని కోరామని తెలిపారు.

## కూటమిలో బయటపడ్డ వర్గ విభేదాలు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు స్వగ్రామం దుప్పితూరు లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డును అడ్డుకున్న జనసైనికులు అచ్చుతాపురంలో ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు లేకుండా నాణ్యత లోపంతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారని పనులను అడ్డుకున్న చైర్మన్ప ప్రగడ నాగేశ్వరరావు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుందరపు అనధికారికంగా గ్రావెల్, మట్టి, సహజ వనరుల వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపణ అనుమతులు లేకుండా సహజ వనరుల దోపిడీ వ్యాపారాలు చేస్తే అడ్డుకుంటామని హెచ్చరిక ఎలమంచిలి నియోజకవర్గంలో కూటమి పార్టీలో వేడి పెరుగుతున్న వైనం ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను వివరణ అడగగా వివరాలు చెప్పడానికి నిరాకరించిన ఆర్ అండ్ బి ఏ ఈ, ఈ అధికారులు స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడితోనే వివరాలు వెల్లడించడానికి నిరాకరించారు అంటున్నా కూటమి నాయకులు.

## టీటీడీ పాలకమండల సభ్యుడిగా టీవీఎస్ మోటార్ కంపెనీ ఛైర్మన్ సుదర్శన్ వేణు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** టీవీఎస్ మోటార్ కంపెనీ ఛైర్మన్ సుదర్శన్ వేణును తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సభ్యుడిగా నియమితులయ్యారు. ఇది టీటీడీ ట్రస్ట్ బోర్డులో ఆయన రెండవ పదవీకాలాన్ని సూచిస్తుంది. ఆయనతో పాటు ఆయన తండ్రి వేణు శ్రీనివాసన్, ఆయన భార్య తారా వేణు కూడా ఉన్నారు. ఇటీవల టీవీఎస్ మోటార్ కంపెనీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వేణు పదోన్నతి పొందిన తర్వాత ఈ నియామకం జరిగింది, ఇది భారతీయ బహుళజాతి తయారీదారులో కుటుంబం యొక్క నిరంతర నాయకత్వ వారసత్వాన్ని నొక్కి చెబుతుంది.

## ఆగని గ్రావెల్ దందా కరిగిపోతున్న కొండలు





**అచ్చుతాపురం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో మడుతురు గ్రామంలో ఎవరు ఏమనుకున్నా పర్వాలేదు కానీ కూటమి నాయకులు మాత్రం ఆగడం లేదు ఎవరు ఏం చేస్తారులే అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నారు అంటూ గ్రామస్తులు ఎంత బాధ కున్న పట్టించుకునే వారే లేరు సుమారుగా 10 రోజులు నుండి కంటిన్యూ కంపెనీలకు ప్రైవేటు లేఔట్లకు తరలిస్తున్న ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆదివారం శనివారం వస్తే చాలు కొండలు, చెరువులు తొవ్వుకునే దందాలు చేసే వారికి మాత్రం పండగే పండుగ ఎవరైనా సంబంధించిన అధికారులకు ఫోన్ చేసి తెలియపరిచిన ఎవరు పట్టించుకోవడంలేదని ఓటమి నాయకులే చెప్తున్నారు ఇలాంటి దందాదారుల నుంచి చెరువులను కొండలను కాపాడే సరైన అధికారి ఎప్పుడు వస్తారో అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎవరితో చెబితే మా సమస్య పరిష్కారం అవుతాదో వారే చేయగలిపి వ్యాపారాలు చేసు కుంటున్నారు ఇకనైనా పై స్థాయి అధికారులు స్పందించే తక్షణమే బోడికొండ గ్రావెల్ ను తరలించకుండా కాపాడుతారని గ్రామస్తులు ప్రాధేయ పడుతున్నారు

## ఐదు లక్షల నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన



**బుచ్చయ్య పేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డాది రెవిన్యూ పరిధిలో బంగారుమెట్టు, వడ్డాది గ్రామాల ఎస్సి రైతులు డి-ఫారం భూముల్లో రవాణా సదుపాయం నిమిత్తం జిల్లా పరిషత్ నుంచి రూ. 5 లక్షల నిధులు తో రోడ్డు పనులకు ఆదివారం జడ్పిటిసి దొండా రాంబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక నాయకులు జిల్లా జడ్పిటిసిల పోరం అధ్యక్షుడు దొండా రాంబాబు ను సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు, పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంచకర్ల సోదరుడు ప్రసాద్



**పరవాడ, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులు (స్మార్ట్ కార్డులు) పంపిణీ కార్యక్రమం మండలంలో గల వాడ చీపురుపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు.జరిగింది, కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల ప్రసాద్ చేతులమీదుగా స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ,సర్పంచ్ శ్రీమతి శివలంక లక్ష్మీ , జనసేన నాయకులు బుగుడు రామ గోవింద్, ఉపసర్పంచ్ కుండ్రపు శ్రీను, విఆర్ఓ హేమలత , జనసేన నాయకులు అనిల్ మరినయ్య,రాజు, రవి, శ్రీను, అప్పలనాయుడు, కూటమి నాయకులు , లబ్ధిదారులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బ్యానర్ చించివేతపై పోలీసులకు ఫిర్యాదు



**నరసన్నపేట, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం గోపాలపెంట గ్రామంలో జరిగిన బ్యానర్ చించివేత సంఘటనపై జనసేన పార్టీ కార్యకర్తలు స్పందించారు. గోపాలపెంట గ్రామంలో జనసేనికులు ఏర్పాటు చేసిన బ్యానర్లను వైసీపీ కార్యకర్తలు ధ్వంసం చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామంలోని జనసేనికులు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తక్షణమే విచారణ జరిపి, దోషులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గోపాల పెంట జనసైనికులు మాట్లాడుతూ " నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలగ ప్రవీణ్ కుమార్ మార్గదర్శకత్వంలో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. పార్టీ భావజాలాన్ని అణచివేయడానికి జరుగుతున్న ఈ తరహా దాడులను సహించమని వారన్నారు. దోషులను కనిపెట్టి పోలీస్లు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికే కృషి చేస్తుందని, ఇలాంటి అప్రజాస్వామ్య చర్యలను గట్టిగా ఎదుర్కొంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసైనికులు బొట్టా వినోద్, బడ్డ వసంత్ మార్పు సతీష్ పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ డైరెక్టర్ గా నియమితులైన ప్రసాదులకు' ఎమ్మెల్యే పల్లా అభినందన

**గాజువాక సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన గాజువాక తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావుకు పార్టీ అధిష్టానం పట్టం కట్టింది. సేవను గుర్తించి కీలకమైన ఏపీఐఐసీ డైరెక్టర్ గా నియమించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాత గాజువాక తెదేపా కార్యాలయంలో పూలమాలలు, శాలువా వేసి అభినందనలు తెలియజేశారు. నిబద్ధత, నిజాయితీగా సేవలందించినందుకు గాను అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించిందని ఎమ్మెల్యే తెలిపారు. నాయకులు, కార్యకర్తలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించారని కొనియాడారు. పార్టీలో కష్టపడి సేవలందించే వారికి సముచిత స్థానం దక్కుతుంది అనటానికి ప్రసాదులకు అందిన పదవే నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొడ్డు



నరసింహ పాత్రుడు, బోండా జగన్, కాకి గోవింద్ రెడ్డి, రౌతు శ్రీనివాసరావు, రాజాన రామారావు. వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు, నమ్మి అప్పారావు, కర్రి దసేంద్ర, నల్లూరి సూర్యనారాయణ గాజువాక నియోజకవర్గం లో ఉన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## పార్టీ సేవకులకు సత్కారం



**గాజువాక సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సేవలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల కృషి వెలకట్టలేనిదని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 65 వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేసిన వార్డు తెదేపా కార్యకర్తలను పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు రట్టి వాసు, వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలను సాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగ క్షేమాలు, వారి ఇబ్బందులు, ప్రభుత్వ సేవల సద్వినియోగం తదితర అంశాలపై ప్రజలతో మమేకమైన తీరు చాలా గొప్పది అని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మరింతగా కష్టపడి ప్రభుత్వానికి, పార్టీకి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, డైరెక్టర్ అంగ కృష్ణ, పార్టీ నాయకులు, మహిళా నేతలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల ను దత్తత తీసుకున్న శ్రీ మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ సంస్థ

**ఆనందపురం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశ నుంచే పిల్లలు దృఢ సంకల్పంతో అలవర్చుకోవాలని శ్రద్ధతో దేనినైనా నేర్చుకున్నట్లయితే ఏమైనా సాధించవచ్చుని భవిష్యత్ తరాలకు ఒక దిక్సూచిగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గంటా .రవితేజ పేర్కొన్నారు. ఆదివారం కేజీబీవీ విద్యార్థులకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం శ్రీ మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ అసోసియేషన్ సమావేశ మందిరంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నేలతేరు కేజీబీవీ పాఠశాలకు పేరెంట్స్ వెయిటింగ్ హాల్ భవనాన్ని, లాప్టాప్ పలు రకాల పరికరాలు అసోసియేషన్ అందించడంపై రవితేజ సేవలను కొనియాడారు. శ్రీ మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి విహారయాత్రకు కేజీబీవీ విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పేరెంట్స్ కమిటీని ఆహ్వానించి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, సిబ్బందికి సన్మాన కార్యక్రమం చేపట్టారు. అసోసియేషన్ అందరూ ఆదర్శంగా తీసుకొని పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలని అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినులకు ఆటపాటలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ .లావణ్య, ఏపీసి



జే .చంద్రశేఖర్ చైర్మన్ శివాజీ, వైస్ చైర్మన్ మంగప్పన్న, శ్రీ మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, కార్యదర్శి అర్జున్ రావు, క్లబ్ ఫౌండర్ గొర్లె. ప్రసాద్, పి రామకృష్ణారావు, మెంబర్స్ శ్రీనివాసరావు, పురుషోత్తం, భగవాన్, వెంకట్ రాజు, గజేంద్ర వర్మ, అర్జున్ కుమార్, కుమార్ స్వామి, సర్పంచ్ బిఆర్ బి నాయుడు, చైర్మన్ లు రౌతు. నాగరాజు, అప్పలరాజు, టిడిపి నాయకులు కోరాడ వైకుంఠం, కాకర సురేష్, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనమిత్రకు మార్గదర్శకాలు

**17 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా కొత్త దరఖాస్తుల స్వీకరణ.**

విశాఖ సిటీ, సెప్టెంబరు 14, మేజర్ న్యూస్: అక్టోబర్ 1 నుండి ఆంధ్రప్రదేశ్ లో వాహనదారులకు వాహన మిత్ర నిధులు మంజూరు చేయుటకు రాష్ట్రప్రభుత్వం ఆదివారం మార్గదర్శకాలు విడుదల చేసింది. వాహన మిత్ర లబ్ది పొందేందుకు వాహనదారులు క్రింది నిభందనలు పాటించాలని ప్రభుత్వం సూచించింది.

**నిబంధనలు**

–ఏపీలో రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి.

–దరఖాస్తుదారు ఆటో రిక్షా, లైట్ మోటార్ వాహనాన్ని నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి.

–వాహనం ఏపీలో రిజిస్టర్ అయి ఉండాలి. మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫిట్నెస్ వంటి సర్టిఫికెట్లు ఉండాలి.

–ఆటో రిక్షా విషయంలో ఫిట్నెస్ సర్టిఫి కెట్ లేకపోయినా 2025-26 సంవత్సరానికి అనుమతిస్తారు. ఒక నెలలోపు ఆ సర్టిఫి కెట్ పొందాల్సి ఉంటుంది.

–దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) ఉండాలి/రేషన్ కార్డు కలిగి ఉండాలి.

–దరఖాస్తుదారు లేదా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగి/ పెన్షనర్ గా ఉంటే అనర్హులు.

–పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు మినహాయింపు ఉంటుంది.

–ఇంటి విద్యుత్తు వినియోగం నెలకు 300 యూనిట్ల కంటే తక్కువగా ఉండాలి. దరఖాస్తు తేదీకి ముందు 12 నెలల సగటు లెక్కిస్తారు.

–వాహనాలకు ఎలాంటి పెండింగ్ బకాయిలు, చలాన్లు ఉండకూడదు. మాగాణి అయితే 3 ఎకరాలు, మెట్ట అయితే 10 ఎకరాల లోపు ఉండాలి.

–పట్టణ ప్రాంతాల్లో 1,000 చదరపు అడు గుల కంటే ఎక్కువ నివాస, వాణిజ్య నిర్మాణం ఉండకూడదు.

–తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా 2023-24లో ఆర్థిక సహాయం పొందిన లబ్దిదారుల వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా విశ్లేషిస్తారు..

### దసరా నవరాత్రుల

# పందిరి రాట

**- ఇంచార్జ్ బుడుమూరి గోవింద్**



ఆరిలోవ, సెప్టెంబర్ 14, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ, సాయిబాబా ఆలయం ఎదురుగా దుర్గ దేవి నవరాత్రులు నిర్వహించేందుకు ముందుగా ముహూర్తపు రాట ను ఆదివారం ఉదయం వేశారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా 9వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి ముహూర్తపు రాట ఆయన చేతుల మీదగా వేశారు. గోవింద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందిస్తూ ఈ ఏడాది అత్యంత వైభవంగా జరపాలని తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. అనంతరం ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, రాయి అప్పాజీ, స్థానిక మహిళలు, కమిటీ సభ్యులు బలరాం, రమణ, ప్రకాష్, రాజేష్, ఉదయ్, సురేష్, మదన్, రామకృష్ణ, రాజు, మోహన్, శ్రీను, రంగా, హరీష్, సత్యనారాయణ, చిన్ని మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన బాలబాలికల

# టార్గెట్బాల్ పోటీలు

**- అంతర్ జిల్లాల టార్గెట్బాల్ విజేతలు**



**ఆరిలోవ, సెప్టెంబర్14, మేజర్ న్యూస్ :** రెండు రోజులు గా ఆరిలోవ తోటగరువులో జరుగుతున్న 3 వ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల సబ్ నియర్ బాలబాలికల టార్గెట్బాల్ పోటీలు ఆదివారంతో ముగిసాయి. ఈ పోటీలలో బాలుర విభాగం లో తూర్పుగోదావరి జిల్ జట్టు విజేతగా నిలివగా రెండవస్థానం లో విశాఖ జిల్లా జట్టు నిలిచింది బాలికల విభాగంలో కూడా తూర్పుగోదావరి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. రెండవస్థానం లో శ్రీకాకుళం జిల్లా జట్టు నిలిచింది. అదేవిధంగా బాల బాలికలు మిక్స్ విభాగం లోతూర్పుగోదావరి జిల్లా జట్టు విజేతగా నిలవగా రెండవ స్థానంలో, ప్రకాశం జిల్లా జట్టు నిలిచింది. ఈ పోటీలకు మొత్తం 9 జిల్లాల నుండి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని పోటీల నిర్వాహకులు జిల్లా కార్యదర్శి కే ప్రేమ్ సాయి తెలిపారు. విజేతలకు ఆంధ్రప్రదేశ్ టార్గెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం సురేష్ కుమార్, హండ్బాల్ జాతీయ క్రీడాకారుడు పి సత్యనారాయణ రాజు, సుధాకర్, మోహన్, ముఖ్య అతిథులు గా పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులును వచ్చే నెల భోపాల్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు చివరిగా జిల్లా టార్గెట్బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి అంతర్జాతీయ క్రీడాకారుడు సందీప్ వందన సమర్పణ చేశారు.